# నిజం చెప్తుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | శుక్రవారం | 02-1-2026 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:351 | పేజీలు: 4 | వెల: రూ.1/-





## న్యూ ఇయర్ వేడుకల్లో విషాదం..

తెలంగాణ వ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలు అంబరాన్నంటాయి. పబ్బులు, క్లబ్బులు, రిసార్టులతో పాటు ఇళ్లలోనూ జనం న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ ఘనంగా జరుపుకున్నారు. అయితే, ఈ సంబరాల వేళ హైదరాబాద్‌లోని జగద్గిరిగుట్టలో చోటుచేసుకున్న ఓ ఘటన విషాదాన్ని నింపింది. నిన్న రాత్రి స్నేహితులతో కలిసి పార్టీ చేసుకున్న ఒకరు మృతి చెందగా, మరో 15 మంది ఆసుపత్రి పాలయ్యారు.




బీఎస్ఎన్ఎల్ కస్టమర్లకు

## శుభవార్త

- దేశవ్యాప్తంగా ఉచిత వైఫై కాలింగ్ సేవలు
- జనవరి 1 నుంచి వైఫై కాలింగ్ సేవలను ప్రారంభించిన బీఎస్ఎన్ఎల్

హైదరాబాద్,జనవరి1,(నిజం చెపుతాం)
ప్రభుత్వ రంగ టెలికాం సంస్థ భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ తమ కస్టమర్ల కోసం కీలకమైన సేవను అందుబాటులోకి తెచ్చింది. జనవరి 1 నుంచి దేశవ్యాప్తంగా వాయిస్ ఓవర్ వైఫై సేవలను ప్రారంభించింది. ఈ సేవలు బీఎస్ఎన్ఎల్ కస్టమర్లందరికీ ఎలాంటి అదనపు ఛార్జీలు లేకుండానే అందుబాటులో ఉంటాయిమొబైల్ సిగ్నల్ బలహీనంగా ఉన్న ప్రాంతాల్లో కనెక్టివిటీ సమస్యను అధిగమించేందుకు ఈ సేవలు ఎంతగానో ఉపయోగపడతాయి..



రాజకీయ ప్రయోజనాల కోసమే

# జలవివాదాన్ని రెచ్చగొడుతున్న కేసీఆర్

కేసీఆర్, హరీశ్‌ల సంతకాలు తెలంగాణ పాలిట మరణ శాసనం అన్న రేవంత్

- మిడిల్ ఈస్ట్ దేశాల్లో అయితే వీళ్లిద్దరినీ రాళ్లతో కొట్టి చంపుతారు
- రాజకీయ ప్రయోజనాల కోసమే కేసీఆర్ జలవివాదాన్ని రెచ్చగొడుతున్నారన్న రేవంత్
- గత ప్రభుత్వం తెలంగాణకు 34 శాతం వాటాకే అంగీకరించి అన్యాయం చేసిందని ఆరోపణ
- 'నీళ్లు-నిజాలు' పేరుతో ప్రజాభవన్‌లో కాంగ్రెస్ నేతలకు అవగాహన కార్యక్రమం
- జలవివాదాల అంశంపై కాంగ్రెస్ ముఖ్య నేతలతో సీఎం ఉన్నత స్థాయి సమావేశం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్,జనవరి1,(నిజం చెపుతాం)
తెలంగాణ నీటి హక్కుల విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం అనుసరించిన వైఖరిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రాజకీయ ఉనికిని కాపాడుకోవడం కోసమే మాజీ సీఎం కేసీఆర్ ఇప్పుడు జల వివాదాలను మళ్లీ తెరపైకి తెచ్చి, రెండు రాష్ట్రాల మధ్య భావోద్వేగాలను రెచ్చగొడుతున్నారని ఆయన తీవ్రంగా ఆరోపించారు. గురువారం ప్రజాభవన్‌లో ప్రభుత్వం నిర్వహించిన 'నీళ్లు-నిజాలు' కార్యక్రమంలో భాగంగా మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమానికి ప్రధాన పునాది అయిన 'నీళ్లు, నిధులు, నియామకాలు' అనే నినాదాన్ని కేసీఆర్ తన పదేళ్ల పాలనలో పూర్తిగా విస్మరించారని విమర్శించారు.

## చంద్రబాబు ఒక రాజనీతిజ్ఞుడు

- తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్‌పై మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఫైర్
- కూటమి ప్రభుత్వంపై కేసీఆర్ విమర్శలు దుర్మార్గమైనవని వ్యాఖ్య



తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పై ఆంధ్రప్రదేశ్ దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఏపీలోని కూటమి ప్రభుత్వంపై కేసీఆర్ చేసిన వ్యాఖ్యలు బాధ కలిగించాయని, అవి దుర్మార్గమైనవని మండిపడ్డారు.

## రికార్డు స్థాయిలో జీఎస్టీ ఆదాయం

- 2025 డిసెంబరులో రూ.1.74 లక్షల కోట్ల జీఎస్టీ వసూళ్లు
- 2024 డిసెంబరుతో పోలిస్తే 6.1 శాతం వృద్ధి నమోదు




న్యూఢిల్లీ,జనవరి1,(నిజం చెపుతాం)
దేశ ఆర్థిక వ్యవస్థ పురోగతిని సూచిస్తూ వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) వసూళ్లు మరోసారి ఆశాజనకమైన వృద్ధిని నమోదు చేశాయి. 2025 డిసెంబరు నెలలో జీఎస్టీ ద్వారా ప్రభుత్వానికి రూ.1,74,550 కోట్ల ఆదాయం సమకూరినట్లు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ గురువారం విడుదల చేసిన అధికారిక గణాంకాలు వెల్లడించాయి. 2024 డిసెంబరులో నమోదైన రూ.1,64,556 కోట్లతో పోలిస్తే ఇది 6.1 శాతం అధికం కావడం గమనార్హం.పండుగల సీజన్ తర్వాత కూడా దేశంలో ఆర్థిక కార్యకలాపాలు బలంగా కొనసాగుతున్నాయనడానికి ఈ గణాంకాలు నిదర్శనంగా నిలుస్తున్నాయి.డిసెంబర్ నెల వసూళ్లలో సెంట్రల్ జీఎస్టీ వాటా రూ.34,289 కోట్లు కాగా, స్టేట్ జీఎస్టీ వాటా రూ.41,368 కోట్లుగా ఉంది.



తిరుమలలో కొనసాగుతున్న

## వైకుంఠ ద్వార దర్శనాలు

- తొలి మూడు రోజులు ఈ-డిప్ టోకెన్ల భక్తులకు మాత్రమే అనుమతి
- అనంతరం టోకెన్లు లేని సర్వదర్శనం భక్తులకు అనుమతి
- జనవరి 8 వరకు కొనసాగనున్న వైకుంఠ ద్వార దర్శనాలు

అమరావతి,జనవరి1,(నిజం చెపుతాం)
కలియుగ వైకుంఠం తిరుమల శ్రీవారి ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనాలు పరిపూర్ణ ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగుతున్నాయి. తొలి మూడు రోజుల్లో (డిసెంబర్ 30, 31, జనవరి 1) మొత్తం 1,77,337 మంది భక్తులు వైకుంఠ ద్వారం ద్వారా స్వామివారిని దర్శించుకున్నారని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు వెల్లడించారు.

## 'ధురంధర్' చిత్రానికి కేంద్రం షాక్

- రణ్‌వీర్ సింగ్ ధురంధర్ చిత్రంలో కీలక మార్పులు
- కేంద్రం ఆదేశాలతో 'బలోచ్' పదం మ్యూట్



న్యూఢిల్లీ,జనవరి1,(నిజం చెపుతాం)
బాలీవుడ్ స్టార్ హీరో రణ్‌వీర్ సింగ్ నటించిన యాక్షన్ ఎంటర్‌టైనర్ 'ధురంధర్' బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతోంది. ఇప్పటికే ఈ ఏడాది అత్యధిక వసూళ్లు సాధించిన హిందీ చిత్రంగా రికార్డు సృష్టించిన ఈ సినిమాను, కొన్ని కీలక మార్పులతో ఇవాళ థియేటర్లలో రీ-రిలీజ్ చేశారు.

## కుట్రదారుల ముసుగులు తొలగిపోయాయి

- యూనస్ సర్కార్‌పై షేక్ హసీనా ఫైర్
- అవినీతి, స్వార్థంతో దేశాన్ని చీకట్లోకి నెడుతున్నారని విమర్శ
- దేశాన్ని కాపాడేందుకు ప్రజలంతా ఏకం కావాలని పిలుపు



జనవరి1,(నిజం చెపుతాం)
బంగ్లాదేశ్ మాజీ ప్రధాని, అవామీ లీగ్ అధ్యక్షురాలు షేక్ హసీనా.. మహమ్మద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. నూతన సంవత్సర సందేశంలో భాగంగా గురువారం ఆమె స్పందిస్తూ... తీవ్ర అవినీతి, అసత్యాలు, స్వప్రయోజనాలతో ప్రస్తుత పాలకులు దేశాన్ని చీకటిలోకి నెట్టివేస్తున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు.




ఫాస్టాగ్‌లపై

## కేంద్రం శుభవార్త

- కార్లు, జీపులు, వ్యాన్ల ఫాస్టాగ్‌లకు కేవైసీ ప్రక్రియను రద్దు చేసిన ఎన్‌హెచ్ఏఐ
- ఫిబ్రవరి 1నుంచి అమల్లోకి రానున్న కొత్త నిబంధనలు
- ఫిర్యాదులు వస్తే తప్ప పాత ఫాస్టాగ్‌లకు కూడా కేవైవీ అవసరం లేదన్న సంస్థ

న్యూఢిల్లీ,జనవరి1,(నిజం చెపుతాం)
జాతీయ రహదారులపై ప్రయాణించే వాహనదారులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. కార్లు, జీపులు, వ్యాన్‌లకు సంబంధించిన ఫాస్టాగ్‌ల కోసం 'నో యువర్ వెహికల్' ప్రక్రియను రద్దు చేస్తున్నట్లు జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ గురువారం ప్రకటించింది.

తెలంగాణ ప్రజల గుండెల్లో కేసీఆర్,

# గులాబీ జెండా శాశ్వతం

- క్యాలెండర్‌లో తేదీలు మారుతున్నాయి కానీ ప్రజల జీవితాలు మారడం లేదన్న కేటీఆర్
- రెండేళ్లుగా తెలంగాణ తిరోగమనం వైపు ప్రయాణిస్తోందని ఆందోళన
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్,జనవరి1,(నిజం చెపుతాం)
క్యాలెండర్‌లో తేదీలు, సంవత్సరాలు మారుతున్నాయని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓట్లు వేసిన ప్రజల జీవితాల్లో మాత్రం మార్పు రావడం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక జీవితాల్లో మార్పులు ఏమో గానీ, తెలంగాణ రాకముందు రోజులు మళ్లీ కనిపిస్తున్నాయని ఆయన వ్యాఖ్యానించారు. తెలంగాణ భవన్‌లో ఆయన బీఆర్ఎసస్ పార్టీ నూతన సంవత్సర డైరీని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాష్ట్రం రెండు సంవత్సరాలుగా అభివృద్ధి వైపు కాకుండా తిరోగమనం వైపు ప్రయాణిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఏర్పడక ముందు, కేసీఆర్ ముఖ్యమంత్రి కాకముందు ఉన్న పరిస్థితులు తిరిగి వస్తున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రైతులు యూరియా కోసం ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.కేంద్రంతో, సమైక్యవాదులతో కేసీఆర్ నాయకత్వంలో 14 సంవత్సరాలు పోరాటం చేసి తెలంగాణ సాధించామని అన్నారు.

## కులమతాలకు అతీతంగా ఉండాలి

- సామాజిక సామరస్యంపై ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ కీలక వ్యాఖ్యలు
- దేశం అందరిదని కులమతాలకు అతీతంగా ఉండాలని పిలుపు
- భగవత్ వ్యాఖ్యలను స్వాగతించిన బీజేపీ, శివసేన నేతలు



న్యూఢిల్లీ,జనవరి1,(నిజం చెపుతాం)
సామాజిక సామరస్యంపై రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) చీఫ్ మోహన్ భగవత్ చేసిన వ్యాఖ్యలకు బీజేపీ గురువారం పూర్తి మద్దతు తెలిపింది. దేశ ప్రజలందరూ కులం, ధనం, భాష అనే భేదాలను పక్కనపెట్టి, విభజన రాజకీయాలకు అతీతంగా ఐక్యంగా ఉండాలని భగవత్ పిలుపునిచ్చారు. దేశం ఏ ఒక్క వర్గానికో చెందినది కాదని, ఇది అందరిదని ఆయన స్పష్టం చేశారు.ఇటీవల డెహ్రాడూన్లో త్రిపుర విద్యార్థి ఏంజిల్ చక్మా హత్య, జాత్యహంకార దాడి ఆరోపణల నేపథ్యంలో ప్రజల్లో ఆగ్రహం వ్యక్తమవుతున్న సమయంలో భగవత్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. దేశ సమగ్రతకు సామరస్యమే ప్రధానమని ఆయన పునరుద్ఘాటించారు. ఈ వ్యాఖ్యలపై స్పందించిన ఉత్తరప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి బ్రజేష్ పాఠక్, భగవత్ సరైన స్ఫూర్తితో మాట్లాడారని కొనియాడారు.

# బూర్గంపాడు ప్రెస్ క్లబ్ మీడియా వెలేార్ సొసైటీ నూతన సంవత్సర వేడుకలు

భద్రాచలం జనవరి 01(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:బూర్గంపాడు ప్రెస్ క్లబ్ మీడియా వెలేార్ సొసైటీ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ చెన్నం హనుమంతరావు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐ.టీ.సీ కాంట్రాక్టర్ ప్రెసిడెంట్ పాకాల దుర్గా ప్రసాద్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇంగువ రమేష్, ఐ.టి.సీ కాంట్రాక్టర్ మహేష్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందరరేగా అతిథులు క్లబ్ సభ్యులతో కలిసి కేక్ కట్ చేసి, స్వీట్లు పంచి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జరిగిన సభలో వారు మాట్లాడుతూ, సమాజంలో విలేకరుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. ప్రజల సమస్యలను నిస్పక్షపాతంగా, నిజాయితీతో వెలుగులోకి తీసుకురావడమే జర్నలిస్టుల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు.మీడియా అనేది ప్రజల స్వరం అని, అధికార యంత్రాంగం మరియు ప్రజల మధ్య వారధిగా విలేకరులు పనిచేయాలని సూచించారు. ఎలాంటి ఒత్తిళ్లకు లోనుకాకుండా నిజమైన వార్తలను ప్రజల ముందుకు తీసుకురావాలని క్లబ్ సభ్యులకు సూచించారు. అలాగే, మీడియా సంక్షేమం కోసం ప్రెస్ క్లబ్ మీడియా వెలేార్ సొసైటీ చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, చెన్నం. హనుమంతరావు కార్యదర్శి, మాజేటి రామక ృష , పాటు ముంతాజ్, రవికుమార్, రాజేష్ రెడ్డి, భరత్ కుమార్, పొగాకు లక్ష్మణ్, రామక ృష , శ్రీనివాస్ రెడ్డి, వంశీ, నజీర్ భాష, సాయి కౌశిక్, సుధీర్, నిజం,సాంబశివరావు, నవీన్, వెంకట్, మడకం లక్ష్మణ్, జీవన్ శౌర్య, పలువురు సభ్యులు పాల్గొన్నారు. నూతన సంవత్సరంలో క్లబ్ మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి జర్నలిస్టుల సంక్షేమానికి క ృషి చేస్తుందని నిర్వాహకులు తెలిపారు.






# నూతన సంవత్సర శుభాకాంక్షలు

భద్రాచలం జనవరి 01 (నిజంచెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:గడిచిన కాలం ఒక అనుభవం..రాబోయే కాలం ఒక అదుతే అవకాశం. గతాన్ని పాఠంగా మార్చుకుని, భవిష్యత్తును విజయపథంగా తీర్చిదిద్దుకుందాం. ఈ నూతన సంవత్సరం మీ లక్ష్యాలను చేరువ.చేయాలని.కోరుకుంటున్నాను ప్రతి సంవత్సరం ఒక ఖాళీ పుస్తకం లాంటిది. అందులో మొదటి పేజీని ఈరోజే ప్రారంభిస్తున్నాం.ఆపుస్తకంలో మీ విజయగాథలను, సంతోష క్షణాలను అదుతేంగా రాసుకోవాలని ఆశిస్తున్నాను.పాత జ్ఞాపకాలను వీడి.. కొత్త ఆశలతో రెట్టింపు ఉత్సాహంతో అడుగు వేద్దాం నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలు.ఉండాలి.ఐశ్వర్యం ఆర్థికంగాఉన్నత స్థితికి చేరుకోవాలి.శాంతి మనసు ఎప్పుడూ ప్రశాంతంగా, సంతోషంగా ఉండాలి.మీరు ఎంచుకున్న రంగంలో ఈ ఏడాది మీరు మరిన్ని శిఖరాలను అధిరోహించాలని మనసూర్తిగా కోరుకుంటున్నాను. మీకు మీ కుటుంబ సభ్యులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు...




# సఖి మహిళా మండలి ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు





**- నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ**

**- సఖి సోదరీమణులకు చీరల పంపిణీ**

భద్రాచలం జనవరి 01(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:2026 నూతన సంవత్సరంలో సఖి మహిళా మండలి సోదరీమణులు ఆదర్శవంతంగా క్రమశిక్షణతో ముందుకు పోవాలని,నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ ఆకాంక్షించారు. ఈ సందరరేగా కేక్ ను కట్ చేసి హాజరైన సోదరీమణులందరికీ చీరలు పంపిణీ చేయడం జరిగింది.సఖి మహిళా మండలి నూతన సంవత్సరము నుండి క్రమశిక్షణతో ముందుకు పోవాలని, ప్రతి సోదరీమణి తమ కాళ్ళపై తాము నిలబడి ఆర్థికంగా ముందుకు పోయే విధంగా సఖి మహిళా మండలి తోడ్పాటునుఅందిస్తుందని నరాల సత్యనారాయణ తెలియజేశారు.2026వ సంవత్సరము సఖి మహిళా మండలి చరిత్రలో సువర అక్షరాలతో లిఖించే విధంగా ఉండాలని, సోదరీమణులు తమ కుటుంబాలతో, ఆరోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, సంతోషముతో, సిరి సంపదలతో తులతూగాలని ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ ఆకాంక్షించారు సఖి మహిళా మండలి 2,328 సేవా కార్యక్రమాలతో గురువారం భారతదేశంలోని నెంబర్ వన్ స్థానంలో వెలుగొందుతున్న అంతర్జాతీయ సంస్థ అని ఫౌండర్ అండ్ చైర్మన్ న రాల సత్యనారాయణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నేషనల్ కమిటీ సభ్యులు వసుమతి, జీడి రూప, భూక్యా నరసమ్మ, భూక్యా హేమలత, జిల్లా ప్రధాన కార్యదర్శి తెల్లం రాణి, జిల్లా ఉపాధ్యక్షురాలు పాల స ృజన, జిల్లా సహాయ కార్యదర్శులు బిందు, కీర్తన తదితరులు పాల్గొన్నారు.

# తన స్టైలే వేరప్పా..! భద్రాచలం సిఐ నాగరాజు

**- కూల్‌గా కనిపించి%కఠినంగా పనిచేసే అధికారి-భద్రాచలం సిఐ నాగరాజు...**

**- ప్రజలకు భద్రత% నేరాలకు నో ఎంట్రీ -సిఐ నాగరాజు స్పెషల్ స్టైల్...**

భద్రాచలం జనవరి 01(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి డైనమిక్ అధికారిగా ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు సిఐ నాగరాజు. కూల్ అండ్ కామ్‌గా కనిపించినా, విధి నిర్వహణలో మాత్రం కఠిన నిర యాలు తీసుకుంటూ లా అండ్ ఆర్డర్ నిర్వహణలో తనకు తానే సాటి అని నిరూపిస్తున్నారు.కేవలం ఆరు నెలల వ్యవధిలోనే భద్రాచలంలో తనదైన మార్క్ చూపించిన నాగరాజు, ప్రజలకు భద్రతతో పాటు న్యాయం అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. సామాన్యుల దగ్గర నుంచి ఉన్నత స్థాయిలో ఉన్న వ్యక్తుల వరకు అందరికీ ఒకటే న్యాయం అమలు చేస్తూ, పోలీస్ శాఖపై ప్రజల్లో నమ్మకాన్ని మరింత పెంచారు.ప్రభుత్వ మార్గదర్శకాలు, ఉన్నతాధికారుల సూచనలను కచ్చితంగా పాటిస్తూ, గత కొన్ని దశాబ్దాలుగా పేరుకుపోయిన అనేక సమస్యలపై ప్రత్యేకంగా ద ృష్టి సారించారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ముందస్తు చర్యలు, ప్రజలతో సమన్వయం, ఫ్రెండ్లీ పోలీసింగ్‌ను ప్రోత్సహిస్తూ సమస్యలను పరిష్కరిస్తున్నారు.“కర్ర విరగదుపాము చావదు%” అన్నట్లుగా, వివాదాలు తీవ్రతకు చేరకుండా చాకచక్యంగా పరిష్కరించడమే నాగరాజు ప్రత్యేక స్టైల్. ఆయన వ్యవహార శైలి వల్ల భద్రాచలం పట్టణంలో ప్రశాంత వాతావరణం నెలకొనడంతో పాటు నేరాల నియంత్రణలో స్పష్టమైన మార్పు కనిపిస్తోంది.సిఐ నాగరాజు బర్త్‌డే సందరరేగా, ప్రజల భద్రత కోసం అంకితభావంతో పనిచేస్తూ భద్రాచలానికి విశ్వసనీయమైన పోలీస్ అధికారిగా నిలుస్తున్న ఆయనకు భద్రాచలం ప్రజలు శుభాకాంక్షలు తెలుపుతూ, మేము అందిస్తున్నాం.



# జూలూరుపాడు మండలం ప్రెస్ క్లబ్ కార్యాలయంలోఘనంగా నూతన సంవత్సర వేడుకలు

నిజం న్యూస్ జనవరి01 (వైరా నియోజకవర్గ రిపోర్టర్ రాము) మండల పరిధిలో ఉన్న ప్రెస్ క్లబ్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు మరియు ప్రెస్ క్లబ్ స్థాపించి ఒక సంవత్సరం ఆయన సందరరేగా ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు లేళ్ళ వెంకటరెడ్డి వెంగన్నపాలెం మాజీ ఎంపీటీసీ దుద్దుకూరు మధుసూదన్ రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు కార్యక్రమంలో కేక్ కట్ చేసి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు భూక్య వీరు నాయక్ కు కేకును తినిపించారు ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు దోమలపల్లి గోపి నాయుడు. సహాయ కార్యదర్శి భూక్య రమేష్. గౌరవ అధ్యక్షులు యాట సురేందర్. ధారావత్ రాము. కమిటీ సభ్యులు కంచపోగు నరసింహారావు. మంద లక్ష్మణ్ తంబర్ల నరసింహారావు. తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా టీ టైప్స్ ఓపెనింగ్

నిజం న్యూస్ జనవరి 1 2026(వైరా నియోజకవర్గ రిపోర్టర్ రాము) ఈరోజు ఖమ్మం జిల్లాఏనుకూరు మండలం పరిధిలోని ఎంపీడీవో ఆఫీస్ కార్యాలయం ఆవరణంలో ప్రముఖ కంపెనీకి (టీ టైప్స్ )చెందిన టీ స్టాల్ ను జూలూరుపాడు మండలప్రెస్ క్లబ్ అధ్యక్షులు మరియు కార్యదర్శుల సమక్షంలో సభ్యుల సమక్షంలో ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలోజూలూరుపాడు మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వీరునాయక్ మాట్లాడుతూ బానోత్ రమేష్ టీ స్టాల్ ఓపెనింగ్ చేయడం జరిగింది ఏనుకూరు మండల ప్రజలు ఈ టీ స్టాల్ ను ఆదరించాలని వారన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న సభ్యులు ఉపాధ్యక్షులు దోమలపల్లి గోపి రమేష్. బురం రమేష్ రాముకంచ పోగు నరసింహారావు వంద లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు




# టెంబుర్ని గ్రామంలో ముదిరాజ్ సంఘం ఘన సన్మాన కార్యక్రమం





జనవరి 1 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం)టెంబుర్ని, జనవరి 1: టెంబుర్ని గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో సంఘ సభ్యులు, గ్రామ ప్రజాప్రతినిధుల ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘానికి నిరంతరం సేవలందిస్తూ, సంఘ అభివ ృద్ధికి క ృషి చేస్తున్న బోన్ల నరేష్, యాటకారి గంగయ్యలను ముదిరాజ్ సంఘ సభ్యులు శాలువాలు, పుష్పగుచ్ఛాలేతో సత్కరించారు.అలాగే గ్రామ అభివ ృద్ధి, ప్రజాసేవలో విశేష పాత్ర పోషిస్తున్న టెంబుర్ని గ్రామ సర్పంచ్ లలిత శ్రీధర్ రెడ్డి, ఉప సర్పంచ్ బ్యాగారి ముత్యంను పాతర్ల నరేష్ ఘనంగా సన్మానించారు. ప్రజాప్రతినిధుల క ృషిని కొనియాడుతూ, గ్రామ సంక్షేమానికి వారి సేవలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు.ఈ సన్మాన కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ సభ్యులు పాల్గొని, సంఘ ఐక్యతను చాటుతూ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ సందరరేగా నరేష్ మాట్లాడుతూ, ముదిరాజ్ సంఘం భవిష్యత్తులోనూ సామాజిక సేవా కార్యక్రమాలు మరింత విస్త ృతంగా చేపడుతుందని తెలిపారు.టెంబుర్ని గ్రామంలో ముదిరాజ్ రంఘం ఆధ్వర్యంలో బోన్ల నరేష్, యాటకారి గంగయ్యలకు, టెంబుర్ని గ్రామ సర్పంచ్ లలిత శ్రీధర్ రెడ్డి, ఉప సర్పంచ్ బ్యాగారి ముత్యంకు సన్మానం చేయడం జరిగింది

# యూరియా ఆఫ్ మరియు, యూరియా పంపిణి పైన క్షేత్ర స్థాయి పరిశీలన

గుడిహత్నూర్ జనవరి 1 2026 (నిజం చెపుతాం ప్రతినిధి)తేది 1-1-202026 గురువారం రోజున, శ్రీ కనక రాజు డిప్యూటీ డైరెక్టర్ అఫ్ అగ్రికల్చర్ కమిషనర్ కార్యాలయం హైదరాబాద్ నుండి ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా పర్యవేక్షకులుగా, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘము గుడిహత్నూర్ ను సందర్శించారు,యూరియా బుక్ చేసుకున్న రైతులు, శ్రీ రాథోడ్ కిషన్ (మచ్చపూర్ ), సిందే పాండ్ రంగ్ ( కొల్హరి ) తో, యూరియా ఆఫ్ మరియు, యూరియా పంపిణి పైన రైతుల అభిప్రాయం సేకరించడం జరిగింది, రైతులు మాట్లాడుతూ ఈ ఆఫ్ ధ్వారా, ఇంటి వద్ద నుండి పంటలను బట్టి యూరియా బుక్ చేసుకోవడం పైన సంత ృప్తి వ్యక్తం చేసారు, జిల్లా వ్యవసాయ అధికారి ఆదిలాబాద్ శ్రీ శ్రీధర్ స్వామి మాట్లాడుతూ జిల్లా లో ప్రాథమిక సహకార సంఘాల ధ్వారా ఎలాంటి కొరత లేకుండా పంపిణి చేయడం జరుగుతుంది అని, రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దు అని పేర్కొన్నారు, వీరి వెంట మండల వ్యవసాయ అధికారి శ్రీ భగత్ రమేష్, సంఘ కార్యదర్శి రాథోడ్ ఈశ్వర్, ఏ ఈ ఓ వెంకటి, మరియు రైతులు సంఘ సిబ్బంది పాల్గొన్నారు.



# నిర్మల్ జిల్లా పోలీసు కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు






నిర్మల్ జిల్లా పోలీసు కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ పాల్గొని, పోలీసు అధికారులు, సిబ్బందికి మరియు ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందరరేగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, గత సంవత్సరంలో జిల్లా పోలీసు శాఖ సమర్థవంతంగా విధులు నిర్వర్తించి, శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజల మన్ననలు పొందిందని అన్నారు. నూతన సంవత్సరంలో కూడా ప్రజలకు మరింత చేరువయ్యే పోలీసింగ్, నేర నియంత్రణ, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, మహిళలు మరియు పిల్లల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఉపేందర్ రెడ్డి, భైంసా ఏ ఎస్పీ రాజేష్ మీనా ఐపీఎస్, నిర్మల్ ఏ ఎస్పీ సాయి కిరణ్ ఐపీఎస్, సీఐలు, ఆర్ ఐ లు, ఎస్ఐలు, ఆర్ ఎస్ ఐ లు, డి పి ఓ, సిబ్బంది పాల్గొన్నారు. జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ పోలీసు అధికారులు, సిబ్బందికి మరియు ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్న



# మత్తులో డ్రైవింగ్, 175 మంది పై కేసులు

గుడిహత్నూర్ ఆదిలాబాద్ జనవరి 1 2026 (నిజం చెపుతాం ప్రతినిధి)నూతన సంవత్సర వేడుకల వేళ, ఆదిలాబాద్ జిల్లా లో పోలీస్ లు నిర్వహించిన తనిఖీల్లో రికార్డు స్థాయి లో కేసులు నమోదయ్యాయి, ఎస్ పి అఖిల్ మహాజన్ ఆదేశాలతో పట్టణం లో పదిహేను చెక్ పోస్ట్ లు ఏర్పాటు చెయ్యగ , మద్యం తాగి వాహనాలు నడిపిన 175 మందిని పట్టుకున్నట్లు, డి ఎస్ పి జీవన్ రెడ్డి తెలిపారు, ఒక్కరోజులో ఈ స్థాయి లో కేసులు నమోదు కావడం జిల్లా లో ఇదే మొదటి సారి అని ఆయన పేర్కొన్నారు.



# వృద్ధాశ్రమంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**- వృద్ధుల మధ్య కేక్ కట్ చేసిన ఎంపీఓ ముత్యాలరావు**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణఅశ్వాపురం, జనవరి 1 (నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంనూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని అశ్వాపురం మండల కేంద్రంలోని ఆరిఫా అండ్ రోషిని వ ృద్ధాశ్రమంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అశ్వాపురం మండల పరిషత్ అధికారి (ఎంపీఓ) ముత్యాలరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీఓ ముత్యాలరావు ఆశ్రమ నివాసితులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి, వారికి స్వీట్లు, పాలు మరియు పండ్లను పంపిణీ చేశారు. అనంతరం వ ృద్ధుల మధ్య కేక్ కట్ చేసి వారితో కలిసి వేడుక జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఎంపీఓ ముత్యాలరావు మాట్లాడుతూ.. "ఎన్నో ఏళ్లుగా నూతన సంవత్సర వేడుకలు జరుపుకుంటున్నప్పటికీ, ఈరోజు ఇలా నిస్సహాయ స్థితిలో ఉన్న వ ృద్ధుల మధ్య కేక్ కట్ చేయడం నాకు ఎంతో సంత ృప్తిని ఇచ్చింది. ఇది నా జీవితంలో మర్చిపోలేని తీపి జ్ఞాపకం" అని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ యు.డి.సి ఆర్. పద్మ, అమ్మగారిపల్లి పంచాయతీ కార్యదర్శి అజారుద్దీన్ మరియు ఆయన సతీమణి, ఎంపీడీవో కార్యాలయ అటెండర్, గ్రామ పంచాయతీ గుమస్తా ప్రశాంత్ పాల్గొన్నారు. ఆశ్రమ నిర్వాహకురాలు షహనాజ్ బేగం మరియు మెహరాజ్ అతిథులకు క ృతజ్ఞతలు తెలియజేశారు.

# నూతన సర్పంచ్,ఉపసర్పంచ్‌లను సన్మానించిన ఉపాధ్యాయుల బృందం!!





జన్నారం,జనవరి 01,(నిజం చెపుతాం న్యూస్)ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన కామన్ పల్లి నూతన సర్పంచ్ పేరం శ్రీనివాస్,ఉప సర్పంచ్ తేజావత్ భరత్ నాయక్ లను కామన్ పల్లి హైస్కూల్,ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయులు శాలువతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సర్పంచ్,ఉప సర్పంచ్ పేరం శ్రీనివాస్,తేజావత్ భరత్ నాయక్ లు మాట్లాడుతూ విద్యా మరియు మౌలిక వసతుల అభివ ృద్ధికి సహకరిస్తానని కోరారు.మౌలిక వసతుల కల్పన,పచ్చదనం పరిశుభ్రతపై ప్రత్యేక ద ృష్టి సారిస్తానన్నారు.ఈ కార్యక్రమంలో ప్రైమరి స్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్,ఉపాధ్యాయులు షఫీక్,గోవింద్ నాయక్,హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్,ఉపాధ్యాయులు ప్రాష్,రవీంధర్,రాజన్న,పోచయ్య,పాండురంగ,సంధ్యారాణి,అనుప మ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల గోడప్రతులను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జనవరి 01 (నిజం చెపుతాం)జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, గురువారం సాయంత్రంకలెక్టరేట్లోని తన చాంబర్లో జాతీయ రహదారుల భద్రత మాసోత్సవాలు -2026 కు సంబంధించి సంబంధించిన గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జనవరి ఒకటవ తేదీ నుంచి 31వ తేదీ వరకు జాతీయ రహదారుల భద్రత మాసోత్సవాలు ఘనంగా నిర్వహించాలని అన్నారు. రోడ్డు భద్రత నియమాల పట్ల ప్రజల్లో అవగాహన కలిగేలా రోజువారిగా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ గోడప్రతుల ఆవిష్కరణ కార్యక్రమంలో ఆర్టీవో దుర్గాప్రసాద్, డిపిఆర్ఓ విష్ణు వర్ధన్, రవాణా శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఎస్ పి అఖిల్ మహాజన్ పై అభిమానాన్ని చాటుకున్న కానిస్టేబుల్

గుడిహత్నూర్ ఆదిలాబాద్ జనవరి 1 2026 (నిజం చెపుతాం ప్రతినిధి)ఆదిలాబాద్ ఎస్ పి అఖిల్ మహాజన్ పై ఓ కానిస్టేబుల్ అభిమానాన్ని చాటుకున్నాడు, బోథ్ మండల కేంద్రానికి చెందిన కానిస్టేబుల్ గా పని చేసే బూస లక్ష్మణ్ తన ఛాతిపై ఎస్ పి ప్రతిరూపాన్ని టాటూ వేసుకున్నాడు, వివరాల్లోకి వెళితే ఎస్ పి నిత్యం ప్రజలకు చేసే సేవా, పనితీరు, సమర్థత, పట్టుదల, ప్రవర్తన, ఆచరణ, క ృషి వల్ల, ఆదిలాబాద్ ప్రజల మన్ననలు పొందారు,కానిస్టేబుల్ లక్ష్మణ్ టాటూ కోసం ముంబై లో ప్రసిద్ధి గాంచిన మహేష్ చౌహాన్ వద్ద రెండు నెలల అపాయింట్మెంట్ తరువాత కచ్చితమైన ప్రతిరూపాన్ని తన ఛాతిపై వేసుకున్నాడు, ఎస్ పి అఖిల్ మహాజన్ పై అదుతేమైన ప్రేమ ను, క ృతజ్ఞతను వ్యక్తం చేస్తుంది.




# ఆర్జీయూకేటీ బాసరలో ఇన్నోవేషన్, ఇంక్యుబేషన్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ (ఐ.ఐ.ఈ.డి) సెల్‌ను ప్రారంభించిన గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ"






జనవరి01 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం)రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ – బాసర క్యాంపస్‌లో సరికొత్త అధ్యాయం మొదలైంది. విద్యార్థులలో దాగి ఉన్న స ృజనాత్మకతను వెలికితీసి, వారిని భావి పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఇన్నోవేషన్, ఇంక్యుబేషన్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ సెల్‌ను తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిషు దేవ్ వర్మ గురువారం ఘనంగా ప్రారంభించారు.యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఏ. గోవర్ధన్, ఓఎస్‌డీ డాక్టర్ మురళీ దర్శన్ ఎనెల్లి పర్యవేక్షణలో ఈ కేంద్రాన్ని అత్యున్నత ప్రమాణాలతో రూపొందించారు. కేవలం థియరీ చదువులకే పరిమితం కాకుండా, విద్యార్థులు తమ వినూత్న ఆలోచనలకు ప్రాణం పోసి, నమూనాలను తయారు చేసుకునేందుకు ఈ సెల్ ఒక అదుతేమైన వేదికగా నిలవనుంది.అంతర్జాలం ద్వారా నిర్వహించబడి, ఆవిష్కరించబడిన ఈ కార్యక్రమంలో గవర్నర్ జిషు దేవవర్మ మాట్లాడుతూ,తెలంగాణ గవర్నర్ విచక్షణాపూరక గ్రాంట్ల (డిస్క్రిషనరీ గ్రాంట్స్) ద్వారా అందించబడిన ఉదారమైన సహకారంతో స్థాపించబడిన ఈ ఇంక్యుబేషన్ సెల్, మరింత విస్తరించాలని, దీని యొక్క ఫలాలను విద్యార్థులు అందిపుచ్చుకోవాలని అన్నారు. దీన్ని విస్తరణకు భవిష్యత్తులో తన నిరంతర మద్దతు ఉంటుందని కూడా పేర్కొన్నారు.ఇన్నోవేషన్, ఇంక్యుబేషన్ %a% ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ గురించి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఏ గోవర్ధన్ మాట్లాడుతూ "స్టార్టప్ ఇండియా", "మేక్ ఇన్ ఇండియా" "రైజింగ్ తెలంగాణ 2047" స్ఫూర్తితో ఈ సెల్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సెల్ ప్రధాన ఉద్దేశాలను తెలిపారు. స్టార్టప్ ప్రోత్సాహం, విద్యార్థులు సొంతంగా స్టార్టప్‌లు ప్రారంభించేలా ప్రోత్సహించడం మరియు మౌలిక వసతులు కల్పించడం.నిపుణుల మార్గదర్శకత్వంలో పరిశ్రమల దిగ్గజాలు, విజయవంతమైన పారిశ్రామికవేత్తల ద్వారా విద్యార్థులకు మెంటార్‌షిప్ అందించడం ద్వారా విద్యార్థులు మంచి పారిశ్రామికవేత్తలుగా ఎదగవచ్చన్నారు. ఓ.ఎస్.డి. ప్రొఫెసర్ ఈ మురళీధర్శన్ మాట్లాడుతూ ఇలాంటి వ్యవస్థాపనల వల్ల విద్యార్థులలో నైపుణ్యాభివ ృద్ధి జరుగుతుందని, బిజినెస్ ప్లానింగ్, ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ (ఐపిఆర్) మార్కెటింగ్ వంటి అంశాలపై ప్రత్యేక అవగాహన కలుగుతుందని,స్థానిక సమస్యలకు పరిష్కారం ఏర్పడి, గ్రామీణ మరియు స్థానిక సమస్యలను పరిష్కరించే ఆవిష్కరణలకు ప్రాధాన్యత పెరిగివిద్యార్థులను ఉద్యోగ అన్వేషకులుగా కాకుండా ఉద్యోగ స ృష్టికర్తలుగా తయారు అయ్యే అవకాశం ఉందని, విద్యార్థులు చదువు పూర్తి కాగానే కేవలం ఉ ద్యోగాల కోసం ఎదురుచూసే వారిలా కాకుండా, పదుల సంఖ్యలో ఇతరులకు ఉద్యోగాలిచ్చే స్థాయికి ఎదగాలన్నదే ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐ.ఐ.ఈ.డి. సెల్ కోఆర్డినేటర్ డా. టీ. రాకేష్ రెడ్డి, డీన్లు డా. ఎస్. విఠల్, డా. కె.మహేశ్, ఎస్.శేఖర్, జి.నాగరాజు, డా. అన్వత్ రాహుల్, డా. దిల్ బహార్, డా.జి దేవరాజు, డా.కె.మధుసూదన్, డా.భావ్ సింగ్, ఎస్.రాజేశ్వర్, అరుణ జ్యోతి, సిస్టమ్స్ అండ్ నెట్వర్కింగ్ అడ్మినిస్ట్రేటర్ వి.శ్రీనివాస్ యూనివర్సిటీ ఉన్నతాధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన అధికారులు.



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జనవరి 01 (నిజం చెపుతాం) జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ కు, నూతన సంవత్సరం సందర్భంగా గురువారం సాయంత్రం కలెక్టరేట్లోని తన చాంబర్లో పలువురు అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కు నోటు పుస్తకాలు, పూల మొక్కలు, పుష్ప గుచ్చాలను అందించారు. మిఠాయిలు తినిపించి, కేకులు కట్ చేశారు. పలు శాఖల, ఉద్యోగ సంఘాలకు చెందిన డైరీలు, క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అధికారులకు ఉద్యోగులకు సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. గత సంవత్సరం ఉ ద్యోగులందరూ క్రమశిక్షణతో విధులు నిర్వర్తిస్తూ, జిల్లా ప్రగతిలో కీలక ప్రాత్ర పోషించారని తెలిపారు. ఈ ఏడాదిలో కూడా రెట్టించిన ఉత్సాహంతో పని చేస్తూ, జిల్లాను అన్ని రంగాలలో ముందు వరుసలో ఉంచాలని పేర్కొన్నారు. కలెక్టర్ కు శు భాకాంక్షలు తెలిపిన వారిలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కిషోర్ కుమార్ తో పాటు, రెవెన్యూ, పంచాయతీ, జిల్లా పరిషత్, విద్య, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ సంక్షేమ, ఖజానా, వ్యవసాయ, గ్రామీణాభివ ృద్ధి, ప్రణాళిక, పౌర సరఫరాల, యువజన క్రీడల, భూ కొలతల శాఖల అధికారులు, కలెక్టర్ కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది, తహసిల్దార్ లు, ఎంపీడీవోలు, ఇతర అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కొత్త సంవత్సరం కొత్త ఆలోచనలు

– తెలుగు రచయిత గడ్డం భీమ్ రెడ్డి
నేరడిగొండ జనవరి 01(,నిజం న్యూస్, ప్రతినిధి ):

గడుస్తున్న కొద్దీ..
..పాత అంకెలన్నీ పక్కకు జరుగుతాయి..
..రాబోయే కాలానికి..
..కొత్త అంకెలొచ్చి చిగురుస్తాయి.
..హ్యాపీ న్యూ ఇయర్ అంటే..
..డిసెంబర్ 31 అని ముగింపుకు..
..అర్థరాత్రి వరకు తప్ప తాగి చిందులేసి కేకు కోయడాలు కాదు
..కరిగిన కాలంలో జరిగిన జీవితంలో మనల్ని మనం
నెమరేసుకుని సమీక్షించుకోవడం..
..సరిదిద్దుకోవడం
..ఈ సంవత్సరమైనా..
..దుఃఖ నదులు పొంగొద్దని
..కోరుకుందాం.
..ప్రతి ఇంట సంతోష సంబరాలు..
..అష్టైశ్వర్య ఆనందాలు
..ఆరోగ్యపు ఆలోచనలు..
..ఇంటింటా సౌభాగ్యాలు
..మొక్కలై ఎదిగి పువ్వులై పూయాలి.
..ప్రతి మనిషి జీవితాలు
..సంతోషాల సుగంధాలు వెదజల్లి..
..ఆనంద డోలికల్లో 2026
సంవత్సరం విహరించాలి.
..ఆలోచనల మార్పులు రావాలి.
..అందరూ బాగుండాలి.

(..గడ్డం భీమ్ రెడ్డి.. కుమారి)



# కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు



జనవరి1:(నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం)హైదరాబాద్, జనవరి 1: కేంద్ర మంత్రివర్యులు కిషన్ రెడ్డి ని హైదరాబాద్‌లోని వారి నివాసంలో ముథోల్ ఎమ్మెల్యే రామారావు పాటిల్ పవార్ ,అదిలాబాద్ ఎమ్మెల్యే, బీజేఎల్పీ ఉపనేత పాయల్ శంకర్ మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా, బాసరలో కేంద్రీయ విశ్వవిద్యాలయం పనులను త్వరగా చేపట్టాలని కోరగా, మంత్రి అధికారులతో మాట్లాడి పరిష్కారమయ్యే విధంగా చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తో ముథోల్ ఎమ్మెల్యే రామారావు పాటిల్ పవార్ అదిలాబాద్ ఎమ్మెల్యే, బీజేఎల్పీ ఉపనేత పాయల్ శంకర్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు



# మణుగూరు మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేసిన మణుగూరు ఎమ్మార్వో నరేష్...



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ మణుగూరు, జనవరి 1 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండల ప్రజలందరికీ నూతన సంవత్సర శు భాకాం క్షలను మణుగూరు మండ ల రెవెన్యూ అధికారి (ఎమ్మా ర్వో) నరేష్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ 2026 సంవత్సరం ప్రతి కుటుంబానికి శాంతి, సుఖసంతోషాలు, ఆరోగ్యం మరియు అభివ ృద్ధిని తీసుకురా వాలని ఆకాంక్షించారు. మండల ప్రజలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని, తమ జీవన స్థాయిని మరింత మెరుగుపరుచుకోవాలని సూచించారు. అలాగే రైతులు, కార్మికులు, యువత, మహిళలు ప్రతి ఒక్కరూ ఐక్యతతో ముందుకు సాగుతూ గ్రామాభివ ృద్ధికి సహకరించాలని కోరారు. ప్రభుత్వం చేపడుతున్న అభివ ృద్ధి కార్యక్రమాలు ప్రజలందరికీ చేరేలా రెవెన్యూ శాఖ నిరంతరం క ృషి చేస్తుందని ఎమ్మార్వో నరేష్ తెలిపారు. నూతన సంవత్సరంలో ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు అధికారులు, సిబ్బంది అంకితభావంతో పనిచేస్తారని హామీ ఇచ్చారు. చివరగా మణుగూరు మండలం మరింత అభివ ృద్ధి చెందాలని, ప్రజలందరూ సుఖశాంతులతో నూతన సంవత్సరాన్ని ఆనందంగా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

# సైబరాబాద్‌లో ప్రశాంతంగా నూతన సంవత్సర వేడుకలు

**-ఇన్సిడెంట్ ఫ్రీ/ యాక్సిడెంట్ ఫ్రీ న్యూ ఇయర్**
**- ఐటీ కారిడార్ లో ఫ్రీ షటిల్ బస్ సర్వీసులు**

శేరిలింగంపల్లి,జనవరి 01 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – సైబరాబాద్ పోలీసు కమీషనరేట్ పరిధిలో 2026 నూతన సంవత్సర వేడుకలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఇన్సిడెంట్ ఫ్రీ/ యాక్సిడెంట్ ఫ్రీ గా ప్రశాంతంగా ముగిశాయి. సైబరాబాద్ పోలీసుల ముందస్తు పకడ్బందీ ప్రణాళికలు, నిరంతర నిఘా, క్షేత్రస్థాయి సమన్వయంతో అమలు చేసిన భద్రతా చర్యల ఫలితంగా నూతన సవత్సర వేడుకలు సజావుగా సాగాయి. డిసెంబర్ 31 న్యూ ఇయర్ సందర్భంగా సైబరాబాద్ సీపీ డాక్టర్ యం. రమేష్, ఐపీఎస్, తన కార్యాలయం నుంచే అత్యున్నత స్థాయిలో నేరుగా భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. క్షేత్రస్థాయిలో ఉన్న అధికారులకు ఎప్పటికప్పుడు తగు ఆదేశాలు జారీ చేశారు. సైబరాబాద్ జాయింట్ సీపీ (ట్రాఫిక్) డాక్టర్ గజరావు భూపాల్, ఐపీఎస్., లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ విభాగాలకు చెందిన డీసీపీలు రాత్రంతా క్షేత్రస్థాయిలోనే ఉండి విధులు నిర్వర్తించారు. ట్రాఫిక్ సజావుగా సాగడం, నిబంధనల కట్టుదిట్టమైన అమలు, ప్రజలు సురక్షితంగా వేడుకలు జరుపుకునేలా విస్తృత చర్యలు చేపట్టారు. రోడ్డు ప్రమాదాలు, ఇతర అనుకోని సంఘటనలు జరగకుండా నివారించేందుకు 2025 డిసెంబర్ 31 రాత్రి నుంచి 2026 జనవరి 1 ఉదయం వరకు మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై సైబరాబాద్ పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. సైబరాబాద్ పోలీసులు 55 బృందాలతో నిర్వహించిన ప్రత్యేక డ్రైవ్‌లో మద్యం మత్తులో వాహనాలు నడిపిన 928 మందిని గుర్తించి వారిపై చట్టప్రకారం కేసులు నమోదు చేశారు. వాహనాల వారీగా చూస్తే.. మద్యం మత్తులో పట్టుబడిన వారిలో 695 ద్విచక్ర వాహనాలు, 31 మంది త్రిచక్ర వాహనాలు, 199 ఫోర్ వీలర్ వాహనాలు, 3 భారీ వాహనాల డ్రైవర్లు ఉన్నారు. నిందితుల డ్రైవింగ్ లైసెన్సులను స్వాధీనం చేసుకుని, మోటారు వాహనాల చట్టం%--%1988లోని సెక్షన్ 19 ప్రకారం సస్పెన్షన్ నిమిత్తం సంబంధిత ఆర్‌టీఏలకు పంపనున్నట్లు పోలీసులు తెలిపారు. కేసులు నమోదైన వారిలో 419 మంది రక్తంలో ఆల్కహాల్ మోతాదు 100 మి.గ్రా/100 మి.లీ.కు మించి ఉండగా, 35 మంది వద్ద 300 మి.గ్రా/100 మి.లీ.కు పైగా, మరో 5 మంది వద్ద అత్యంత అధికంగా 500 మి.గ్రా/100 మి.లీ.ను మించిన స్థాయిలో నమోదైంది. మియాపూర్, ఆర్‌సీ పురం, రాయదుర్గం, గచ్చిబౌలి, కుకట్‌పల్లి, మేడ్చల్, నార్సింగి, రాజేంద్రనగర్, కేపీహెచ్‌బీ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా కేసులు నమోదయ్యాయి. న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసుల విస్తృత ప్రణాళికలు కారణంగా సైబరాబాద్ పరిధిలో ఎక్కడా పెద్ద రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకోలేదని పోలీసులు వెల్లడించారు. న్యూ ఇయర్ సందర్భంగా వాహనాల రాకపోకలు సజావుగా సాగేందుకు, సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో సైబరాబాద్ పోలీసులు, సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులసమన్వయంతో డిసెంబర్ 31 అర్ధరాత్రి నుంచి ఉచిత షటిల్ సేవలను ఏర్పాటు చేశారు. సమీప మెట్రో స్టేషన్లు, నిర్దేశిత క్యాబ్ పికప్ పాయింట్లకు ఈ సేవలు అందించడంతో వేడుకల ప్రాంతాల్లో రద్దీ గణనీయంగా తగ్గింది. ఫలితంగా కీలక రహదారి మార్గాల్లో రాత్రి 2 గంటల వరకు ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గింది. మద్యం సేవించి వాహనాలు నడపడంపై “జీరో టాలరెన్స్” విధానంలో భాగంగా ప్రత్యేక దృష్టితో డ్రంక్ డ్రైవింగ్ చర్యలు ఏడాది పొడవునా కొనసాగుతాయని పోలీసులు స్పష్టం చేశారు. ప్రజా భద్రతా దృష్ట్యా రోడ్లపై బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రమాదకరమైన చర్యలకు దూరంగా ఉండాలని సైబరాబాద్ పోలీసులు విజ్ఞప్తి చేశారు.

DRUNK AND DRIVE REPORT-31.DEC.2025 FROM 4 PM TO 01.01.2026 6AM

| PS WISE BOOKED CASES | |
|---|---|
| PS NAME | NO OF CASES |
| Madhapur Tr PS | 52 |
| Rajendra Nagar Tr PS | 54 |
| Shamshabad Tr PS | 35 |
| Gachibowli Tr PS | 74 |
| Shadnagar Tr PS | 36 |
| Chevella Tr PS | 40 |
| Narsingi Tr PS | 58 |
| Raidurgam Tr PS | 77 |
| Miyapur Tr PS | 102 |
| Kukatpally Tr PS | 67 |
| Balanagar Tr PS | 44 |
| Jeedimetla Tr PS | 50 |
| Alwal Tr PS | 34 |
| KPHB Tr PS | 52 |
| Medchal Tr PS | 62 |
| RC Puram Tr PS | 84 |
| RC Puram (Kollur) | 7 |
| Total | 928 |

| Wheeler type | No of cases booked |
|---|---|
| 2 Wheeler | 695 |
| 3 Wheeler | 31 |
| 4 Wheeler | 199 |
| Heavy vehicle | 3 |
| Total | 928 |

| Age Based | |
|---|---|
| Age | No of cases |
| <18 | 3 |
| 18-20 | 37 |
| 21-30 | 477 |
| 31-40 | 270 |
| 41-50 | 106 |
| 51- 60 | 30 |
| 61 Above | 5 |
| Total | 928 |

| BAC Count | No of cases booked |
|---|---|
| < 50 | 108 |
| 51-100 | 361 |
| 101-150 | 209 |
| 151-200 | 113 |
| 201-300 | 97 |
| 301-500 Above | 40 |
| Total | 928 |





# గొర్రెలు,మేకలకు నులిపురుగుల నివారణ మందులు వేయించాలి

**- సర్పంచ్ కట్ట జయమ్మ యాదయ్య..**

మాడ్గుల జనవరి 01( నిజం చెపుతాం): గొర్రెలు,మేకలకు నులిపురుగుల నివారణ మందులు తప్పనిసరిగా వేయించాలని నల్లచెరువు సర్పంచ్ కట్ట జయమ్మ యాదయ్య అన్నారు. ఈ మేరకు గ్రామంలో గురువారం మాడ్గుల పశువైద్య సిబ్బందితో కలిసి గొర్రెలు,మేకలకు నులిపురుగుల నివారణ మందులను త్రాగించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ నులి పురుగుల నివారణ మందులను గొర్రెల మేకల కాపరులు ప్రతి ఒక్కరు వేయించుకొని మీ జీవాలను కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాసిక లలిత మల్లయ్య,కేంచే కృష య్య, జింకల రాకేష్, కేంచ లక్ష్మయ్య, నిట్ట వెంకటయ్య,కట్ట ఈశ్వర్, కాస బీరయ్య, కట్ట జగన్ మాడ్గుల పశువైద్య సిబ్బంది శివప్రసాద్ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఉత్కంఠంగా కార్పొరేటర్ ఎలక్షన్ కోసం వేచి చూస్తున్నా అభ్యర్థులు

శేరిలింగంపల్లి, జనవరి 01 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – మినీ హైదరాబాద్ గా పిలవనునా మన శేరిలింగంపల్లి లో నీదా నాథ కార్పొరేటర్ స్థానం అన్నట్టుగా ఉంది. అధికారం లో ఉంటూ ప్రజల అండే లక్షంగా ముందుకు దుసుకొస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు, మరోవైపు తెలంగాణ సాధించామని పార్టీ సపోర్ట్,ప్రజల అండదండలు ఉన్నాయన్న నమ్మకంతో ముందుకు వెళ్తున్న బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థులు, కేంద్రంలో అలాగే రాష్ట్రంలో ఎంపీ లా ప్రాదలేంతో గెలుస్తామని ధీమా వ్యక్తపరుస్తున్న బి జె పి పార్టీ అభ్యర్థులు, ఇవన్నీ కాదు అన్నటుగా యువత, మరి కొందరు సీనియర్ నాయకులు ఇండిపెండెంట్ అభ్యర్థులుగా పోటీ చేస్తారు అని ఇక్కడ ప్రజలు చర్చించడం జరుగుతుంది. ఈ సారి గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎలక్షన్స్ చాలా ఉత్కంటగా సాగుతాయి అని వెల్లడిస్తున్న ప్రజలు.




# ఎమ్మెల్యే కసిరెడ్డిని కలిసిన వార్డు మెంబర్

**- బావండ్లపల్లి నరేష్...**

మాడ్గుల జనవరి 01 (నిజం చెపుతాం): కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని ఇర్విన్ గ్రామానికి చెందిన నూతనంగా ఎన్నికైన వార్డ్ మెంబర్ బావండ్లపల్లి నరేష్ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవితో కలిసి బుధవారం హైదరాబాదులోని ఎమ్మెల్యే నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. అందుకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నూతనంగా ఎన్నికైన వార్డ్ మెంబర్ నరేష్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఆ పాఠశాలలకు నిబంధనలు వర్తించవా

మాడ్గుల జనవరి 01(నిజం చెపుతాం):మాడ్గుల మండలంలోని కొత్త బ్రాహ్మణపల్లి లో రెయిన్ బో ఉన్నత పాఠశాల,మండల కేంద్రంలో నవోదయ, సెంట్ మేరీస్ ఉన్నత పాఠశాలలకు ఇర్విన్ లో సెంటు సావ్యో నాగిళ్ళ,ఆవురుపల్లిలో ఉన్న ప్రైవేటు ప్రాథమిక పాఠశాలలకు నిబంధనలు వర్తించవా అని విద్యార్థి సంఘాలు,మండల ప్రజలు,విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు మండలంలో గురువారం ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలకు ఆప్షనల్ హాలిడే ఇవ్వగా ప్రైవేటు పాఠశాలల యజమాన్యం ఆ నిబంధనలు ఏమి పట్టించుకోకుండా తన ఇష్టానుసారంగా పాఠశాలలు నిర్వహించడంతొ విద్యార్థి సంఘాలతో పాటు,విద్యార్థుల తల్లిదండ్రులు,మండల ప్రజలు ఆ పాఠశాలల యజమాన్యాలపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై మండల విద్యాధికారి నిబంధనలు పాటించని ప్రైవేటు పాఠశాలల యజమాన్యాలపై ఎలాంటి చర్య తీసుకుంటారో మండల ప్రజలు వేచి చూడాల్సిందే.




# ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు

**- కర ంగూడ నూతన ఉప సర్పంచ్ గా ఎన్నికైన యంపల్ల రవిందర్ రెడ్డి ని అభినందించిన ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి , రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటి).**

ఇబ్రహీంపట్నం, జనవరి 1 (నిజం చెపుతాం దిన పత్రిక) –: ఇబ్రహీంపట్నం బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే, పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మంచి రెడ్డి కిషన్ రెడ్డిని మరియు ఇబ్రహీంపట్నం బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు పార్టీ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటి)ని, కర ంగూడ గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ యంపల్ల రవీందర్ రెడ్డి కలసి ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కృపేష్. పార్టీ ఇబ్రహీంపట్నం చిలకల బుగ్గ రాములు, పార్టీ ఉపాధ్యక్షులు గంగిరెడ్డి భాస్కర్ రెడ్డి, సినియర్ నాయకులు నల్లబోలు శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు పండాల దేవేందర్ గౌడ్, వార్డు సభ్యులు యంపల్ల మహిపాల్ రెడ్డి, పండాల రాజు గౌడ్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు యంపల్ల గోవర్ధన్ రెడ్డి, గోరక్ష సేవకులు యంపల్ల సుధాకర్ రెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, దయాకర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, విజయ కాంత్ రెడ్డి, భరత్ రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో



# కెసిఆర్ ని కలిసిన బిఆర్ఎస్ యువ నాయకుడు సాయినందన్ ముదిరాజ్

శేరిలింగంపల్లి, జనవరి 01 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – శేరిలింగంపల్లి పాపిరెడ్డి కాలనీ యువ నాయకులు ముదిరాజ్ సంగం అధ్యక్షులు చిన్నవయసులోనే డివిజన్ ప్రజల మెప్పు పొందిన ముదిరాజ్ ముద్దుబిడ్డ సాయినందన్ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ని మర్యాదపూర్వకంగా పూల గుచ్చ ముచ్చి తన నివాసంలో కలవడం జరిగింది. ఈ సందర్బంగా మారబోయిన రావియాదవ్ సమక్షంలో రాబోయే ఎన్నికలనుద్దేశించి కేసీఆర్ తో చర్చించినట్టుగా సాయినందన్ తెలుపడం జరిగింది. మాజీ ముఖ్యమంత్రి కే సి ఆర్ మాట్లాడుతూ మీలాంటి యువత ముందుకు రావాలని మా పార్టీ కోరుతుంది మీకు ఎటువంటి కష్టం వచ్చినా మీ వెంట ఈ బిఆర్ఎస్ పార్టీ ఉ ఒదని మర్చిపోకండి అని చెప్పడం జరిగింది.



# వైభవంగా అయ్యప్ప ఇరుముడి, మహా పడిపూజ

ఇబ్రహీంపట్నం జనవరి 1 (నిజం చెపుతాం), రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ ఆవరణలో బిఆర్ఎస్ నియోజవర్గ యువజన విభాగం నాయకులు మడుపు శివ సాయి గురు స్వామి ఆధ్వర్యంలో సింగమలై అయ్యప్ప స్వాముల మహా పడిపూజ, ఇరుముడి కార్యక్రమం ఘనంగా జరిగింది, ఈ కార్యక్రమానికి అన్నదాత ప్రభువు మాజీ పట్వారి జై శ్రీరామ్ రెడ్డి కుటుంబ సభ్యులు కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమంలో భాగంగా భారీ ఎత్తున భక్తజనం వందలాది సంఖ్యలో పాల్గొన్నారు, ప్రతి సంవత్సరం లాగానే గత 20 సంవత్సరాలుగా అయ్యప్ప స్వాములకు అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమం చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు, ఆధ్యాత్మిక కార్యక్రమాల వల్ల మానవుని జీవితం సన్మార్గంలో నడుస్తుందని గురు స్వాములు వివరించారు, ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు నాయిని సత్యనారాయణ, ముత్యాల భాస్కర్, కాంగ్రెస్ నాయకులు ముత్యాల సంతోష్, ముత్యాల రాజు నిర్వాహకులు నందికొండ రవీందర్ రెడ్డి, జైన్ నరసింహారెడ్డి, తమ్మల కృషా తదితరులు పాల్గొన్నారు,



# కేటీఆర్ కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన చిర్రా రవీందర్ యాదవ్.

శేరిలింగంపల్లి, జనవరి 01 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – చిర్రా రవీందర్ యాదవ్ కు కండువా కప్పి, నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపిన కేటీఆర్, భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని ప్రత్యేకంగా కలిసిన యువనేత చిర్రా రవీందర్ యాదవ్, కొత్త ఏడాదిలో పార్టీకి అన్ని విజయాలు వరించాలని భగవంతుడికి వేడుకున్న యువనేత, కేటీఆర్ నాయకత్వంలో గ్రేటర్ హైదరాబాద్ లో సత్తా చాటుతాం, వచ్చే ఎన్నికల్లో భారాసదే ఘన విజయం, శేరిలింగంపల్లి యువనాయకులు, భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ వెల్లడి, భారాస వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ కు శేరిలింగంపల్లి యువ నాయకులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత చిర్రా రవీందర్ యాదవ్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గురువారం కొత్త ఏడాది సందర్భంగా కేటీఆర్ ను ప్రత్యేకంగా రవీందర్ యాదవ్ కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్ కి చిర్రా రవీందర్ యాదవ్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. భారాస సీనియర్ నేత చిర్రా రవీందర్ యాదవ్ కు కేటీఆర్ కండువా కప్పి నూతన సంవత్సర శు భాకాంక్షలు చెప్పారు. వెంటనే రవీందర్ యాదవ్ ఈ ఏడాది అన్నీ ఎన్నికల్లో పార్టీ ఘన విజయం సాధించాలని భగవంతుడిని వేడుకున్నట్లుగా వెల్లడించారు. ఈ సందర్భంగా చిర్రా రవీందర్ యాదవ్ ను కలిసిన స్థానిక భారాస నేతలు, కార్యకర్తలు, శ్రేణులకు, ప్రజలకు నూతన ఏడాది శుభాకాంక్షలను తెలిపారు. అనంతరం చిర్రా రవీందర్ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ.. రానున్న అన్ని ఎన్నికల్లో భారాస ఘన విజయం సాధిస్తుందని వెల్లడించారు. అధినేత కేసీఆర్ మార్గదర్శకంలో, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నాయకత్వంలో గ్రేటర్ హైదరాబాద్ లో భారాస సత్తా చాటుతుందన్నారు.




# ఎమ్మెల్యే కసిరెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన మాడ్గుల మండల నాయకులు

మాడ్గుల జనవరి 01(నిజం చెపుతాం): ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా ఆమనగల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్,మాడ్గుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, కోలుకులపల్లి తాజా మాజీ ఎంపీటీసీ, ప్రస్తుత సర్పంచ్ బట్టు అనురాధ కిషన్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాడ్గుల మండల కేంద్రానికి చెందిన సూదిని కొండల్ రెడ్డి, బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన జెల్ల రమేష్ గౌడ్, అసిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కొండల్ రెడ్డి వీరితో పాటు మరి కొంతమంది నాయకులు ఎమ్మెల్యే కసిరెడ్డిని హైదరాబాదులో ఆయన నివాసంలో గురువారం కలిసి నూతన సంవత్సర సందర్భంగా శాలువతో సన్మానించి పుష్పగుచ్చం అందజేసి నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కొత్త ఏడాదిలో మాడ్గుల మండలంలోని అన్ని గ్రామాలను మరింత అభివృద్ధి పథంలోకి తీసుకుపోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి నియోజకవర్గం లోని వివిధ మండలాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# భారత్ అభ్యుదయ ఫౌండేషన్ చైర్మన్ పద్మారెడ్డిని కలిసిన నాయకులు,విలేకరులు



మాడ్గుల జనవరి 01(నిజం చెపుతాం)ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మామ అభ్యుదయ భారత్ ఫౌండేషన్ చైర్మన్ సూదిని పద్మా రెడ్డిని నూతన సంవత్సరం వేళ రంగారెడ్డి జిల్లా ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ పండి పెంటయ్య,రేవంత్ మిత్రమండలి అధ్యక్షుడు జింకల భాస్కర్ మాడ్గుల మండల విలేకరులు మర్యాదపూర్వకంగా గురువారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పద్మా రెడ్డి మాట్లాడుతూ ఈ నూతన యేడాదిలో అందరికీ మేలు జరగాలని మాడ్గుల మండలం అన్ని విధాల అభివృద్ధి చెందెందుకు సహకారం అందిస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు చిన్ని కృష్ణ,మద్దెల గణేష్ గ్రామస్తులు గడ్డం పురుషోత్తం, డీఎస్ఓ దార రాములు,అన్నేపాక ప్రవీణ్, తిరుమలాచారి విలేకరులు యాదగిరి, చంద్రమౌళి,జంగయ్య,చంద్రశేఖర్, నరసింహ,జలంధర్, పంజుగుల రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేసిన రాగం నాగేందర్ యాదవ్.

శేరిలింగంపల్లి, జనవరి 01 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : -నూతన సంవత్సరంను పురస్కరించుకొని పిఏసీ ఛైర్మెన్, శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరేఖపూడి గాంధీ ని వారి నివాసంలో తదితర కార్పొరేటర్లు, సీనియర్ నాయకులతో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి హృదయపూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.



# భక్తిశ్రద్ధలతో న్యూ ఇయర్ వేడుకలు



నాగారం, జనవరి 01.నిజం చెపుతాం నాగారం మండలం ఫణిగిరి గ్రామంలో ఉన్న బిషప్ ప్రభుదాస్ కమ్యూనిటీ చర్చిలో గురువారం నూతన సంవత్సర వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. నూతన సంవత్సర ఆరంభాన్ని పురస్కరించుకొని ప్రత్యేక ప్రార్థనలు, ఆరాధన కార్యక్రమాలు చేపట్టారు.ఈ సందర్భంగా సంఘ కాపరి జయరాజ్ మాట్లాడుతూ, నూతన సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితంలో శాంతి, సుఖసంతోషాలు, సమృద్ధి తీసుకురావాలని ప్రార్థించారు. గత సంవత్సరంలో ఎదురైన కష్టాలను అధిగమించి, ప్రేమ, ఐక్యత, మానవత్వంతో ముందుకు సాగాలని ఆయన సందేశం ఇచ్చారు.ప్రత్యేక ప్రార్థనల అనంతరం విశ్వాసులకు ఆశీర్వచనాలు అందజేశారు. గ్రామానికి చెందిన క్రైస్తవ విశ్వాసులు కుటుంబ సమేతంగా చర్చికి హాజరై ప్రార్థనల్లో పాల్గొన్నారు. చర్చి ప్రాంగణం నూతన సంవత్సర శుభాకాంక్షలతో సందడిగా మారింది. ఈకార్యక్రమంలో.గోరెంట్ల సామెల్,చిలుకూరి సామెల్, ముదిగొండ లాజర్,గోడిశాల అనిల్,మేడే నాగేష్,చిలుకూరి జయరాజు,చిలుకూరి వెంకన్న,నీరుడు జోసెఫ్, స్వామిదాస్, రాజారత్నం,ఏమండ్ల ప్రకాష్,కరుణ యువజన సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు

# వీధి నిర్వహణలో ఉన్న పోలీసులతో కలిసి నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్న జనచైతన్య ట్రస్ట్ సభ్యులు

హుజూర్ నగర్ జనవరి1 నిజం చెపుతాం న్యూస్ హుజుర్ నగర్ పాత బస్టాండ్ సెంటర్ లో అర్ధరాత్రి వీధి నిర్వహణలో ఉన్న స్థానిక ఎస్ఐ మరియు పోలీసు సిబ్బంది తో కేక్ కటింగ్ చేపించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జనచైతన్య ట్రస్ట్ సభ్యులుఈ సందర్భంగా నూతన సంవత్సర వేడుకల్లో భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని స్థానిక ఎస్ఐ బండి మోహన్ సూచించారు.నూతన సంవత్సర వేడుకల్లో నిబంధనలను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రశాంత వాతావరణంలో వేడుకలు జరుపుకోవాలనిఈ కొత్త సంవత్సరం సందర్భంగా, ప్రజలు తమ కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని, కొత్త ఆశలు, ఆకాంక్షలతో ముందుకు సాగాలని కోరుకుంటున్నాను అన్నారుజనచైతన్య ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ.. ప్రపంచమంతా నిద్రలో ఉంటే పోలీసు మేల్కొని, శాంతిభద్రతల పరిరక్షణ నిమిత్తం కాపలా కాస్తుంటారు. ఎండ, వాన, పగలు, రాత్రి అనే తేడా లేకుండా కుటుంబంతో కలిసి జరుపుకునే పండగ – పబ్బాల్ని కూడా త్యజించి, ప్రజలను కాపాడే వాళ్ళే పనిలో నిమగ్నం అవుతూ ఫ్రెండ్లీ పోలీసులుగా వ్యవహారిస్తారు అన్నారుఈ కార్యక్రమంలో జనచైతన్య ట్రస్ట్ సభ్యులు పారా సాయి, పిల్లి శివశంకర్, కుక్కడపు సాయి, ఇంజమూరి జయంత్ తదితరులు పాల్గొన్నారు



# శ్రీ వేణుగోపాల సీతారామస్వామి ఆలయం నుండిశోభ యాత్ర కార్యక్రమంఆహ్వానము

హుజూర్ నగర్ జనవరి 1 నిజం చెపుతాం న్యూస్ హుజూర్ నగర్ పట్టణంలో వేంచేసి ఉన్న శ్రీ వేణుగోపాల సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా తేదీ. 08.01.2026 గురువారం రోజున జరిగే శోభాయాత్ర ఏర్పాట్ల గురించి చర్చించుటకు తేది. 03-01-2026 శనివారం రోజున ఉదయం 10-30 గంటలకు ఆలయ ఆవరణ యందు సమీక్షా సమావేశం ఏర్పాటు చేయడమైనది. కావున తమరు ఇట్టి సమావేశమునకు తప్పక విచ్చేయగలరని ఆహ్వానిస్తున్నాము. సదా స్వామివారి సేవలో

గుజ్జుల కొండారెడ్డి

# శ్రీ మద్విరాట్ పోతులూరి గోవింద మాంబ సమేత వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో నూతన సంవత్సర వేడుకలు



హుజూర్నగర్ మండలం జనవరి 1 నిజం చెపుతాం న్యూస్హుజూర్నగర్ మండలం వే పల సింగారం గ్రామంలో నిర్మాణంలో ఉన్న శ్రీ మద్విరాట్ పోతులూరి గోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్రస్వామి నిర్మాణం జరుగుతున్న దేవాలయం వద్ద ఆంగ్ల నామ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ దేవాలయ వద్ద పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో స్వామివారికి కుంకుమ పూజ ఆకు పూజ శాస్త్రనామ వచనములతో కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ పెద్దలు మహిళలు గ్రామ పెద్దలు పాల్గొని పూజ తగనంతరం తీర్థ ప్రసాదములు తీసుకోవడం జరిగింది ప్రజలు ఆర్య ఆరోగ్య తో పాడిపంటలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఎంతో ఉత్సవంగా ముందు కు నడిపించాలని కోరుచూ 2026 సంవత్సరాలు ప్రజలు సుఖ సంతోషాలకు జీవించాలని కోరుతున్నామని తెలిపినారు

# పోలీసులఆధ్వర్యంలో వాహనలు తనిఖీ చేయడం జరిగింది



హుజూర్ నగర్ జనవరి 1 నిజం చెపుతాం న్యూస్ న్యూ ఇయర్ సందర్భంగా హుజూర్నగర్ పట్టణ మరియు మండల పరిధిలోని వివిధ సందర్భంలో రాత్రి మొత్తం 30 బైకులను పట్టుబడి చేయడమైనది, ఇట్టి బైక్లలో 8 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, ట్రీపుల్ రైడింగనెంబర్ ప్లేట్ లేని బైక్ లను మరియు పేపర్ లేని బైక్ లను సీజ్ చేసి పోలీస్ స్టేషన్ తరలించడమైనది, అని ఎస్సై హుజుర్నగర్ బండి మోహన్ బాబు తెలియపరిచినారు



# సీనియర్ ఆర్ఎంపి మృతికి సంతాపం.

నాగారం జనవరి 01.నిజం చెపుతాం...నాగారం మండల పరిధిలోని పసునూరు గ్రామానికి చెందిన సీనియర్ ఆర్ ఎం పి, గ్రామ మాజీ సర్పంచ్ ప్రతాపురం రంగాచార్యులు (80) గురువారం మృతి చెందగా విషయం తెలుసుకున్న నాగారం మండల ఆర్ ఎం పి మరియు పి ఎం పి ల సంఘం మండల అధ్యక్షులు తీగుళ్ల ప్రశాంత్ ఆయన కుటుంబాన్ని సందర్శించి భౌతిక కాయానికి పూలమాలవేసి సంతాపం తెలిపారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట ఆర్ ఎం పి మరియు పి ఎం పి ల సంఘం ప్రధాన కార్యదర్శి తంగెళ్ల వెంకన్న ఉపాధ్యక్షులు గోపగని వెంకన్న ఆర్గనైజర్



గుడేపూరి వెంకాటేశ్వర్లు సోషల్ మీడియా కో ఆర్డినేటర్ డి లక్ష్మణ్ పానుగంటి సతీష్ తదితరులు ఉన్నారు.

# గ్రామపంచాయతీ మహిళ సిబ్బందులకు చీరల పంపిణీ

**- సామాజిక సేవా కార్యక్రమాలు అభినందనీయం**

**- బిజెపి రాష్ట్ర నాయకులు మల్లెబోయిన అంజి యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు మల్లెబోయిన వెంకటేష్ బాబు-**

అనంతగిరి,జనవరి 01 (నిజం చెపుతాం ) గ్రామపంచాయతీ మహిళా సిబ్బందిలకు గురువారం అనంతగిరి బిజెపి రాష్ట్ర నాయకులు మల్లె బోయిన అంజి యాదవ్ ఆధ్వర్యంలో జిల్లా ఉపాధ్యక్షులు మల్లెబోయిన వెంకటేష్ బాబు ఆదిలక్ష్మి ల చేతుల మీదుగా అనంతగిరి గ్రామంలోని బిజెపి పార్టీ కార్యాలయం నందు చీరల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అంజి యాదవ్ రాష్ట్ర నాయకుడిగా వెంకటేష్ బాబు జిల్లా ఉపాధ్యక్షుడిగా స్థానిక



సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనడం అభినందనీయం. ఈ కార్యక్రమంలో మారుతి కొండయ్య, గొల్ల సైదులు, అల్లే బోయిన పవన్, మునగ భాను, ఓట్టి సూరి, పెంటాల కృష్ణ, వెంకటేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన డిసిసిబి చైర్మన్ అడ్డి భోజ రెడ్డి





**- తలమడుగు మండలం మాజీ జడ్పిటిసి లోక గణేష్ రెడ్డి**

**- తలమడుగు మండలం మాజీ ఎంపీపీ కళ్యాణి రాజేశ్వర**

అదిలాబాద్ జనవరి 01,(నిజం చెపుతాం); ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ప్యూర్ డైరీ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎండి ఆన్సర్ కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆదిలాబాద్ జిల్లా డిసిసిబి చైర్మన్ అడ్డి బోజారెడ్డి జడ్పిటిసి గోక గణేష్ రెడ్డి అలాగే డిసిసిబి చైర్మన్ అడ్డి భోజ రెడ్డి గురువారం మాట్లాడుతూ పాడి పరిశ్రమ గురించి యువత ఉపాధి గురించి ఆయన చర్చించారు.ప్యూర్ డైరీ చైర్మన్ అన్సార్ మాట్లాడుతూ మండల గ్రామ అభివృద్ధికి పాటుపడాలని కోరడం జరిగింది అలాగే నాయకులకు ప్యూర్ డైరీ తరుపున ఎండి అన్సర్ సన్మానించారు .ఈ కార్యక్రమంలో నూతనంగా గెలుపొందినటువంటి రుయాడి సర్పంచ్ గొడుగు, రాకేష్ ,కాంగ్రెస్ ముఖ్య నాయకులు లోక ప్రవీణ్ రెడ్డి, గాజుల సాంబశివు తలమడుగు మండలం మాజీ ఎంపీపీ కళ్యాణి రాజేశ్వర్, ప్యూర్ డైరీ మేనేజర్ సునీల్, సిబ్బంది రాకేష్ శ్రీకాంత్ సుశీల్ పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్, అధికారులకు జిల్లా స్టాపర్ ప్రెస్ క్లబ్ నూతన సంవత్సర శుభాకాంక్షలు

**- జిల్లా స్టాపర్ ప్రెస్ క్లబ్ బృందం..**

**- నోట్బుక్కుల పంపిణీ**

**- జిల్లా స్టాపర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రత్నకుమార్ మరియు జిల్లా స్టాపర్స్**

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి సత్యనారాయణ జనవరి 1 (నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రెస్ క్లబ్ వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జిల్లాలోని ఉన్నతాధికారులను, ప్రజాప్రతినిధులను ప్రెస్ క్లబ్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలుసుకుని శుభాకాంక్షలు తెలియజేశారు.కలెక్టర్కు శుభాకాంక్షలు.. నోట్బుక్కుల పంపిణీముందుగా ఐడిఓసి కార్యాలయంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ను ప్రెస్ క్లబ్ బృందం మర్యాదపూర్వకంగా కలిసింది. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపడంతో పాటు, నోట్బుక్కులు, పెన్నులను అందజేశారు.అధికారులు, ప్రజాప్రతినిధులతో భేటీకలెక్టర్ను కలిసిన అనంతరం, ఐడిఓసి కార్యాలయంలోనే ఉన్న ఇతర ఉన్నతాధికారులను బృందం కలిసింది. డిఆర్డీఏ పీడీ విద్యాచందన్, జిల్లా అడిషనల్ కలెక్టర్ వేణుగోపాల్ ను వారి చాంబర్లలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.సీపీఐ జిల్లా కార్యదర్శి షబ్బీర్ పాషా, భద్రాచలం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ (ఎం.వి.ఐ) సంగం పుల్లయ్య ను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు అందజేశారు.అలాగే, మున్సిపల్ మాజీ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి ని వారి నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.సమాజానికి వారధిగా జర్నలిస్టులు ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ.. జర్నలిస్టులు సమాజానికి, ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలుస్తూ ప్రజా సమస్యల పరిష్కారంలో కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. అధికార యంత్రాంగంతో సత్సంబంధాలు కొనసాగిస్తూ, జిల్లా అభివృద్ధికి మరియు ప్రజాహిత కార్యక్రమాలకు తమ వంతు సహకారం అందిస్తామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.




# సర్ఫరాజ్ ను తీసుకోకపోవడం సిగ్గుచేటు

టీమిండియా యువ బ్యాటర్ సర్ఫరాజ్ ఖాన్ను సెలక్టర్లు పదేపదే విస్మరించడంపై భారత మాజీ కెప్టెన్, మాజీ చీఫ్ సెలక్టర్ దిలీప్ వెంగ్సర్కార్ తీవ్ర అసహనం వ్యక్తం చేశాడు. దేశవాళీ క్రికెట్లో టన్నుల కొద్దీ పరుగులు చేస్తున్న సర్ఫరాజ్కు మూడు ఫార్మాట్లలోనూ ఆడే సత్తా ఉందని, అలాంటి ప్రతిభావంతుడిని పక్కన పెట్టడం బాధాకరమని అభిప్రాయపడ్డాడు.ప్రస్తుతం జరుగుతున్న విజయ్ హజారే ట్రోఫీలో ముంబై తరఫున ఆడుతున్న సర్ఫరాజ్ ఖాన్, గోవాపై జరిగిన మ్యాచ్లో కేవలం 75 బంతుల్లోనే 157 పరుగుల విధ్వంసకర ఇన్నింగ్స్ ఆడాడు. ఇందులో 14 సిక్సర్లు, 9 ఫోర్లు ఉన్నాయి. అంతకుముందు సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలోనూ అద్భుతంగా రాణించాడు. ఈ నేపథ్యంలోనే వెంగ్సర్కార్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.ఓ జాతీయ మీడియా సంస్థతో వెంగ్సర్కార్ మాట్లాడుతూ.. ఇంగ్లండ్తో టెస్టు సిరీస్లో అవకాశం వచ్చినప్పుడు సర్ఫరాజ్ అద్భుతంగా ఆడాడని, ఆ తర్వాత ఆస్ట్రేలియా పర్యటనకు ఎంపికైనా ఒక్క మ్యాచ్లోనూ అవకాశం ఇవ్వలేదని గుర్తుచేశాడు. ఇది చాలా ఆశ్చర్యం కలిగిస్తోందని అన్నాడు. అన్ని ఫార్మాట్లకు తగ్గట్టుగా తన ఆటను మార్చుకోగల సత్తా ఉన్న ఆటగాడిని ఇలా విస్మరించడం నిజంగా సిగ్గుచేటని తీవ్రంగా విమర్శించాడు.

## ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును కలిసిన ఎంపీడీవోలు.. నూతన సంవత్సర శుభాకాంక్షలు





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణమణుగూరు, జనవరి 1 (నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం మణుగూరులోని ప్రజా భవన్ (ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం) నూతన సంవత్సర శుభాకాంక్షల సందడితో కళకళలాడింది. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లును పలువురు మండల పరిషత్ అభివృద్ధి అధికారులు (ఎంపీడీవోలు) మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. శుభాకాంక్షలు తెలిపిన అధికారులుఎమ్మెల్యేను కలిసి శుభాకాంక్షలు తెలిపిన వారిలో మణుగూరు ఎంపీడీవో శ్రీనివాస రావు, బూర్గంపాడు ఎంపీడీవో జమలా రెడ్డి, ఆళ్లపల్లి ఎంపీడీవో శ్రీనివాస్, పినపాక ఎంపీడీవో డి. సంకీర్త్ ఉన్నారు. వీరంతా ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. సమన్వయంతోనే అభివృద్ధి సాధ్యం: ఎమ్మెల్యేఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ప్రజాపాలన సమర్థవంతంగా సాగాలంటే అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధుల మధ్య సమన్వయం అత్యవసరమని పేర్కొన్నారు. ప్రభుత్వ అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో అధికారుల పాత్ర కీలకమని ఆయన గుర్తు చేశారు. నూతన సంవత్సరంలో మరింత సేవా చిత్తశుద్ధితో, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అధికారులు ముందుకు సాగాలని ఆయన సూచించారు

## 'వాగ్దేవి'లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు







చందుర్తి జనవరి 1(నిజం న్యూస్):చందుర్తి మండల కేంద్రం జోగాపూర్ గ్రామం వాగ్దేవి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. నూతన సంవత్సరం సందర్భంగా పిల్లలు ఆనందోత్సాహాల మధ్య సంతోషంగా ఆటపాటలతో గడిపారు. పిల్లలు నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. కరస్పాండెంట్ రాజూరి సద్గుణాచారి మాట్లాడుతూ... పిల్లలు మంచిగా చదివి పాఠశాలకు మరియు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## దూరాన్ని చెరిపేస్తూ బంగారు భవితను చేరువ చేస్తూ మోడీ కానుక



ఇల్లంతకుంట జనవరి 1(నిజం చెపుతాం)జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దాచారం లో పదవ తరగతి విద్యార్థులకు పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ గారి పుట్టినరోజు కానుకగా సైకిళ్ల పంపిణి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దాచారంలో పాఠశాల ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు తూముకుంట నరేందర్ రెడ్డి అధ్యక్షతన10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు సైకిల్ పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది దీనికి ముఖ్య అతిథులుగా దాచారం గ్రామ రేణుక. సర్పంచ్ గౌరవేని శివాని,మండల భూమల అనిల్ విద్యా కమిటీ చైర్మన్ ముత్యాలు,గ్రామ ఉపసర్పంచ్ కొడి ముంజ పదవ తరగతి విద్యార్థులకు సైకిల్ పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది ముఖ్య అతిథులు మాట్లాడుతూ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ వారి మోడీ కానుకగా విద్యార్థులకు దూరాన్ని దగ్గర చేయాలని ఉద్దేశంతో సైకిల్ ఇవ్వడం జరిగిందని వీటిని ఉపయోగించుకొని10వ తరగతిలో మంచి మార్కులతో ఉత్తీర్ణత పొంది గ్రామానికి పాఠశాలకు పేరు తేవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంల ఉపాధ్యాయులు శ్రీను,ఆనంద్ కుమార్,సురేష్, దావీద్,సంజీవ్,శ్రావణ్ కుమార్ బిజెపి జిల్లా ముత్తవ్వ,గ్రామ వార్డు సభ్యులు గ్రామ బిజెపి అధ్యక్షులు గ్రామస్తులు విద్యార్థులు పాల్గొన్నారు

## జిల్లా కలెక్టర్ ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు



రాజన్నసిరిసిల్ల కలెక్టరెట్, జనవరి1, (నిజం చెపుతాం)నూతన సంవత్సరం సందర్భంగా, తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల జాక్ ఆధ్వర్యంలో టిజిఒ, టిఎన్జిఒ నాయకులు సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమా అగర్వాల్ ని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది, ఈ సందర్భంగా కలెక్టర్ కేక్ కట్ చేసి, అందరూ ఆరోగ్యంగా ఉండాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టీజీవో అధ్యక్షులు సమర్ సేన్ దేవానంద్, ప్రధాన కార్యదర్శి సయ్యద్ జబీ మరియు తంగో టిఎన్జిఒ అధ్యక్షులు ప్రవీణ్, కార్యదర్శి సుదర్శన్, జాక్ సభ్యులు జోగం రాజు, వాజీద్, సాగర్, చంద్రకళ, అనిల్ కుమార్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు



ఇల్లంతకుంట జనవరి 1(నిజం చెపుతాం) ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కు నూతన సవంత్సరం శుభాకాంక్షలు తెలుపుతూ బెజ్జంకి మండల కేంద్రంలో ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కానిపేట సర్పంచ్ భాస్కర్ రెడ్డి,నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుల వెంకటి,అంతగిరి వినయ్ కుమార్,సర్పంచ్ మామిడి రాజు,చిట్టీ ప్రదీప్ రెడ్డి,మైనార్టీ అధ్యక్షులు జమాల్,రేగుల కార్తీక్,సోషల్ మీడియా కాసుపాక రమేష్ పాల్గొన్నారు.

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నా లింగరాజుపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు



ఆత్మకూరు (ఎం) జనవరి 1(నిజం చెపుతాం)నూతన సంవత్సర వేడుకలు లింగరాజుపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు 2025 లో చేసిన పనులు జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటూ 2026ని కి కేక్ కట్ చేసి స్వాగతం పలికారు ఈ సంవత్సరం లో అనుకున్న లక్ష్యలను నెరవేర్చుకోవాలని అన్నారు ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎడ్ల సత్తిరెడ్డి సీనియర్ నాయకులు ఎర్ర లింగారెడ్డి నాయకుడు ఎర్ర సంజీవరెడ్డి ఎర్ర సంతోష్ రెడ్డి మేకల సంజీవరెడ్డి మెట్టు సంతోష్ రెడ్డి యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ , చిలుకల భాను యాదవ్ ఎన్ఎస్ యూ ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు..!

**- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్**



భూదాన్ పోచంపల్లి,జనవరి 01,(నిజం చెపుతాం):- నూతన సంవత్సర వేడుకలు సందర్భంగా భువనగిరి శాసనసభ్యులు గౌరవ శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డిని,పోచంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి,ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేసి,శాలువాతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా పాక మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ..ఎమ్మెల్యే నాయకత్వంలో భువనగిరి నియోజకవర్గం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పోచంపల్లి పట్టణశాఖ అధ్యక్షుడు భారత లవకుమార్,మండల కాంగ్రెస్ పార్టీముఖ్య నాయకులు,వివిధ గ్రామాల నూతన సర్పంచ్ లు,యువజన కాంగ్రెస్ నాయకులు,మండలపార్టీ కార్యకర్తలు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు..

## కూరగాయల మార్కెట్ ఉపయోగము లేని మరుగుదొడ్డిలో ఉన్న పిచ్చి మొక్కలను కంప చెట్లను వెంటనే తొలగించారు





మునుగోడు జనవరి 01(నిజం న్యూస్): మునుగోడు గ్రామ పంచాయతీ పరిధిలోని ..10 వ వార్డు కూరగాయల మార్కెట్ యార్డు దగ్గర ఉన్నటువంటి ...మరుగుదొడ్లు( మూత్రశాలలు ) పరిసరాలు గతంలో పూర్తిగా పిచ్చి మొక్కలు,కంప చెట్లతో నిండుకొని ప్రజలకు ఉపయోగం లేకుండా పోయింది. మూత్రశాలలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతుండటంతో...ప్రజల సౌకర్యార్థం గురువారం రోజు పూర్తిగా చెట్లను తొలగించారుప్రజల సౌకర్యార్థం అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు చేపట్టారులి ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్,ఉప్పునూతల సత్యనారి,ఉప్పునూతల శ్రీశైలం, నారగొని జగన్ ,నిరుడు సైదులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు...

## ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన సర్పంచ్ నాగుల సత్యనారాయణ యాదవ్





ఆత్మకూర్ (ఎం) జనవరి 1(నిజం చెపుతాం) పోతిరెడ్డిపల్లి గ్రామంలో మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన సర్పంచ్ నాగుల సత్యనారాయణ యాదవ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ మహిళకు ఇందిరమ్మ చీరలు ఇస్తామని ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సహకారం గ్రామాన్ని అభివృద్ధి చేస్తా అన్నారు ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు అదేవిధంగా ఈరోజు నుండి గ్రామంలో చెత్త సేకరణ కొరకు ట్రాక్టర్ ను కూడా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మెట్టు లలిత భాస్కర్ రెడ్డి వార్డు మెంబర్లు మరియు మాజీ సర్పంచ్ మెట్టు లక్ష్మీ ఎల్లారెడ్డి,నాయకులు ఎడమ మోహన్ రెడ్డి కడకంచి రామ నరసయ్య జక్కు మల్లారెడ్డి నాగుల జనార్ధన్ యాదవ్ మెట్టు శేఖర్ రెడ్డి ఏల్ల బోయిన రమేష్ నాగుల దేవేందర్ ఇందిరాల రేణుక రాములు మక్తాల మంగమ్మ ఐలయ్య ఇంద్రాల అంజయ్య మంచోజు అమరేంద్ర చారి కడకంచి కుమార్ మక్తాల నరసింహఎల్లబోయిన క్రిష్ణా తెల్లబోయిన రాజయ్య వి బి కే మక్తాల విజయలక్ష్మి సమ భావన సంఘాల సభ్యులు మరియు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటా సౌభాగ్యం



అడవిదేవులపల్లి:జనవరి 01(నిజం న్యూస్)నేడు అడవిదేవులపల్లి మండలం జిలకరకుంటతండాలో ప్రజాపాలనలో భాగంగా మిర్యాలగూడ శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి సహకారంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్న నూతన ఇందిరమ్మ ఇంటికి ముగ్గుపోసే కార్యక్రమం సర్పంచ్ కుర్ర సాలిహాము నాయక్,కాంగ్రెస్ నాయకులు కొర్ర అశోక్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం ఆరు గ్యారంటీల్లో భాగంగా పేదలకు పారదర్శకంగా అందిస్తున్న పథకాల్లో ఇందిరమ్మ ఇంటి నిర్మాణం ప్రధానమైనదని అన్నారు. ఈ పథకం ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల సొంతింటి కల నెరవేరుతుందని భావించి ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నారని కావున గత ప్రభుత్వాలు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మిస్తామని గారడి మాటలతోనే రోజులు గడిచిపోయాయని, చెప్పింది చెప్పనిది హామీ నెరవేర్చాలంటే అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శిబిక్షపతి,కీమా,కొండ,హతిరాం,హరి,చందు,జైరాం,జాను ,బాలు,నాగ,బిక్షం,జగదీష్,నాగేశ్వరరావు,సైదా,మోహన్,తులస్య, చందర్,శివుడు,తదితరులు పాల్గొన్నారు.

## తనయుడు మణికంఠ తో కలిసి శబరిమల క్షేత్రాన్ని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్

జడ్చర్ల జనవరి 1 (నిజం చెపుతాం) నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్లి మరియు ఆయన తనయుడు అయిన మణికంఠలి శబరిమల క్షేత్రాన్ని దర్శించుకున్నారు. బుధవారం కేరళలోని శబరిమల అయ్యప్ప స్వామి సన్నిధిలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంప్రదాయబద్ధంగా ఇరుముడిని తలపై మోస్తూ పదునెట్టాంబడి ఎక్కి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గ ప్రజలు క్షేమంగా ఉండాలని, అందరికీ అయ్యప్ప స్వామి దీవెనలు అందాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ ఆధ్యాత్మిక యాత్ర తనకు ఎంతో ప్రశాంతతను ఇచ్చిందని పేర్కొన్నారు



# నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి



బిక్కవోలు జనవరి 1 (నిజం చెపుతాం న్యూస్)తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో వైఎస్ఆర్సిపి గ్రామ వ్యవస్థాపక అధ్యక్షులు,ఎంపీటీసీ మేడపటి ఆనంద రెడ్డి సహకారంతో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్లను అనపర్తి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్న ఆనంద రెడ్డి సేవలు అభినందనీయమని అన్నారు. బలభద్రపురం గ్రామంలో వైఎస్ఆర్సిపి పునాదులు వేసిన వ్యక్తిగా ఆనంద రెడ్డి గుర్తింపు పొందారని పేర్కొన్నారు. కార్యకర్తలకు ఎప్పుడూ అండగా నిలుస్తూ పార్టీ కోసం అహర్నిశలు శ్రమిస్తున్న నాయకులు గ్రామ రాజకీయాలకు దిశానిర్దేశం చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడపటి ఆనంద రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డికి, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి విధేయుడిగా ఉంటూ పార్టీ బలోపేతానికి తన వంతు సహకారాన్ని అందిస్తానని స్పష్టం చేశారు. గ్రామ నాయకులతో కలిసి ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో ముందుంటామని, కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తామని తెలిపారు. పార్టీ పట్ల కట్టుబాటుతో,ఐక్యతతో ముందుకు సాగడమే తమ లక్ష్యమని ఆనంద రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జిల్లా అధికార ప్రతినిధి సబ్బెళ్ల కృష్ణారెడ్డి, వైఎస్ఆర్సిపి గ్రామ శాఖ అధ్యక్షులు కొవ్వూరి వెంకటరామరెడ్డి, నియోజకవర్గ అధికార ప్రతినిధి గుబ్బల లాజర్ బాబు, వైఎస్ఆర్సిపి నాయకులు గ్రామ శాఖ కమిటీ సబ్బెళ్ల వీర రాఘవరెడ్డి, మండ వీర రాఘవ రెడ్డి, తేతల శ్రీనివాస్ రెడ్డి, నల్లమిల్లి వెంకటరెడ్డి, నల్లమిల్లి వెంకట కృష్ణారెడ్డి, కర్రీ సత్యనారాయణ రెడ్డి, మరియు గ్రామ వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# పరమశివుడు సన్నిధిలో రాజకీయాలు తగవు-మంత్రి సుభాష్



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో.. జనవరి 1..నిజం చెపుతాం న్యూస్...ద్రాక్షారామ శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో గల కపాలేశ్వర స్వామి ఘట్టం వద్ద పునః ప్రతిష్ట చేసినా వైసీపీ నాయకులు రాజకీయం చేయడం సరికాదని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసవి సుభాష్ విమర్శించారు. గురువారం ద్రాక్షరామ శ్రీ భీమేశ్వర స్వామి శివలింగాన్ని మంత్రి సుభాష్ సందర్శించారు. కపాలేశ్వర స్వామి వారికి పూజలు, అభిషేకాలు నిర్వహించిన అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ కపాలేశ్వరుని శివలింగాన్ని విచ్ఛిన్నం చేయడం విచారకరమని, ఈ ఘటన తెలుసుకున్న వెంటనే పోలీసులను,ఇతర అధికారులను అప్రమత్తం చేసి ఆరు గంటల లోపే నిందితున్ని పట్టుకున్నామని పేర్కొన్నారు. ఈ ఘటనకు పాల్పడిన నిందితుడుని పట్టుకునే విషయంలో సమర్థవంతంగా పనిచేసిన పోలీసు అధికారులను మంత్రి ఈ సందర్భంగా అభినందించారు. వైసిపి వైసిపి నాయకులకు పని లేక దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఏవేవో అర్ధం లేనివి మాట్లాడుతున్నారని విమర్శించారు. గత వైసిపి ప్రభుత్వం హయాంలో అంతర్వేదిలో రథం అంటుకుంటే ఎన్నాళ్లకు గాని ముఖస్తుతిగా ఒక ఉన్మాద వ్యక్తిని నిందితుడుగా చూపించారని గుర్తు చేశారు. కృష్ణాజిల్లాలో ఆంజనేయ స్వామి విగ్రహం విరిగిపోతే పోతే పోయింది ఇంకో విగ్రహం పెడతామని కొడాలి నాని చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం హిందువుల మనోభావాలు కాపాడేందుకు కృషి చేస్తుందని, ద్రాక్షారామంలో జరిగిన శివలింగం విధ్వంసం ఘటనలో జరిగిన ఆరుగంటల లోపే నిందితుడిని అరెస్టు చేసామన్నారు. కపాలేశ్వర స్వామి శివలింగ పునః ప్రతిష్ట ఇక్కడ పండితులు ఆగమ శాస్త్రం ప్రకారం చేశారని, పండితుల కంటే వైసీపీ నాయకులకి వేద శాస్త్రాలు తెలుసా.. అని మంత్రి ప్రశ్నించారు. ప్రజల్లో అనవసర అపోహలు సృష్టించవద్దని , పవిత్రమైన ఆలయాల్లో రాజకీయాలు వద్దని అన్నారు. జ్ఞానం లేని వారు కొందరు శివలింగం పునః ప్రతిష్ట తూతూ మంత్రంగా చేశారని ఆరోపించడం సరికాదన్నారు. ఈ విషయంలో అధికారులు ఎవరి పనులు వారు చేశారని, అయితే వైసిపి వారు అధికారంలో ఉన్నామన్న భ్రమలో ఈ వ్యవహారం పై విషప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పరమేశ్వరుని సన్నిధిలో రాజకీయాలు వద్దని, పరమేశ్వరుడు ఎవరినీ క్షమించరన్నారు. ఈ విషయాన్ని ఇక్కడితో ముగింపు పలికితే అందరికీ మంచిదని సూచించారు. రాష్ట్ర ప్రజలంతా ఆ పరమేశ్వరుని ఆశీస్సులతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. మంత్రి సుభాష్ వెంట ఆలయ అధికారులు, కూటమి పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# పకడ్బందీగా రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన కార్యక్రమాల నిర్వహణ..అదనపు కలెక్టర్ డి.వేణు

**- జనవరి 1 నుంచి, జనవరి 31 వరకు రోడ్డు భద్రత మాసోత్సవాల నిర్వహణ**

**- రోడ్డు భద్రత మాసోత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించిన అదనపు కలెక్టర్**




రామగుండం జనవరి 1,( నిజం న్యూస్)పెద్దపల్లి జిల్లాలో రోడ్డు భద్రత మాసోత్సవాల కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహిస్తామని అదనపు కలెక్టర్ డి.వేణు తెలిపారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో అదనపు కలెక్టర్ డి.వేణు రోడ్డు భద్రత మాసోత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించారు. అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ, జిల్లాలో రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన కల్పించేలా జనవరి నెలలో విద్యార్థులు,యువత తో పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించడం వల్ల ప్రమాదాలను నియంత్రించవచ్చని అదనపు కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో పిల్లలకు రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన కల్పించేందుకు కార్యాచరణ చేపట్టామని అన్నారు. ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ వాడకం పై విస్తృత ప్రచారం కల్పిస్తామని ఆదనపు కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ఆర్.టి.ఓ కార్యాలయానికి వచ్చే ప్రజలకు రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన నిర్వహిస్తున్నామని అన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల కలిగే నష్టాలు ప్రచారం చేస్తున్నామని,డ్రంక్ అండ్ డ్రైవ్ చెక్ చేసేందుకు అవసరమైన చర్యలు చేపడతామని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టిఓ రంగారావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.ం

# దర్గా వద్ద అపశృతి..

**- గంధం సమర్పణ,మృత్యువు గా వెంటాడింది.**

**- విద్యుత్ తీగలకు తగిలి యువకుడు మృతి.**

మహాదేవపూర్ జనవరి 1 (నిజం చేపుతాం) మండలంలోని కాలేశ్వరం లోని దర్గా వద్ద అపశృతి చోటుచేసుకుని, మొక్కు తీర్చుకొనుటకు వచ్చిన యువకుడు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే మంచిర్యాల జిల్లా చెన్నూర్ లైన్ గడ్డ కు చెందిన, మాజీద్ 32, గురువారం రోజు, కాలేశ్వరం లోని సయ్యద్ షా వాలి బాబా, పగుకుల రహదారి వైపు ఉన్న దర్గా వద్ద తమ మొక్కు తీర్చుకొనుటకు మరో మిత్రుని తో కలిసి దర్గాకు వచ్చి,మొక్కు చెల్లించుకునే క్రమంలో," నిశాన్" తీసుకు వెళ్తున్న క్రమంలో, పై ఉన్న ఏవి విద్యుత్ తీగలకు నిశాన్ పైప్ తగలడంతో, మజీద్ మృతి చెందడం జరిగింది. నిశాన్ సమర్పిస్తున్న క్రమంలో పైన ఉన్నటువంటి విద్యుత్ తీగల పై దృష్టి సాధించకపోవడం, ఒక నిండు ప్రాణానికి బలిగొంది. ఎలక్ట్రిషన్ వృత్తి చేసుకుంటూ, తమ కుటుంబానికి ఆసరాగా ఉన్న మజీద్ దర్గా వద్ద ముక్కు చెల్లించుటకొనుటకు వచ్చి, మృత్యువాత పడడం, యావత్ చెన్నూరు పట్టణ కేంద్రమంతా, శోక సముద్రంలో మునిగింది, అనుకున్న పని పూర్తి పూర్తయిన క్రమంలో, మోక్కు చెల్లించుకుని వస్తానని ఎంతో ఆనందంగా, ముస్తాబయి వెళ్లిన మజీద్, శబమై రావడం, జీర్ణించుకోలేక పోయారు కుటుంబ సభ్యులు, బంధుమిత్రుడు,ముతునికి భార్య తో పాటు 18 నెలల కుమారుడు ఉన్నాడు,కుంటుంబ సబ్యుల ఫిర్యాదు మేరకు,అమీన్ కచేరి కాలేశ్వరం కేసు నమోదు చేసుకోవడం జరిగింది.



# నూతన సంవత్సర సందర్భంగా.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి, శుభాకాంక్షలు తెలియజేసిన రామగుండం ఎమ్మెల్యే





రామగుండం జనవరి 1, (నిజం న్యూస్)తేదీ: 01..01.2026 పలువురు మంత్రులు ఎమ్మెల్యేలతో కలిసి,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి కి,మరియు ఐటీ శాఖ మంత్రివర్యులు మంథని శాసనసభ్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబుకి,నూతన సంవత్సర సందర్భంగా.. శుభాకాంక్షలు తెలియజేసిన, రామగుండం నియోజవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్ రాజ్ ఠాకూర్.వీరి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# వివాహ ప్రోత్సాహక బహుమతిని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలి..జిల్లా సంక్షేమ అధికారి పి.వేణుగోపాల్ రావు

రామగుండం జనవరి 1, (నిజం న్యూస్)ప్రభుత్వం అందిస్తున్న వివాహ ప్రోత్సాహక బహుమతిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి పి. వేణుగోపాల్ రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న దివ్యాంగుల, సకలాంగులకు వివాహం చేసికొనినచో ప్రభుత్వం అందిస్తున్న రూ. 1,00,000 వివాహ ప్రోత్సాహక బహుమతిని దివ్యాంగులు, దివ్యాంగులను వివాహం చేసుకొనిన కూడా మంజూరు చేయడానికి ప్రభుత్వము ఉత్తర్వులు జారీ చేసినారు. కావున దివ్యాంగులు, సకలాంగులు వివాహం చేసికొన్న తేదీతో 19.05.2025, తరువాత దివ్యాంగులను వివాహం చేసుకున్న దంపతులు wwwep sstel ng n govin అనే వెబ్సైట్ ద్వారా.. ధరఖాస్తు చేసికొని సంబంధిత దరఖాస్తు ఫారం ను జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయములో.. అందించాలని జిల్లా సంక్షేమ అధికారి ఆ ప్రకటనలో తెలిపారు.

# 'అరైవ్-అలైవ్' ట్రాఫిక్ అవగాహన పోస్టర్ ఆవిష్కరణ





**- రోడ్డు ప్రమాదాలు తగ్గించడమే లక్ష్యం : పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

రామగుండం జనవరి 1, (నిజం న్యూస్)రాష్ట్రవ్యాప్తంగా.. ప్రారంభించిన 'అరైవ్–అలైవ్' కార్యక్రమం రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా తీసుకున్న కీలక చర్యగా పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పేర్కొన్నారు.జనవరి 1 నుంచి,జనవరి 31 వరకు నిర్వహించనున్న రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా,రోడ్డు భద్రతపై రూపొందించిన 'అరైవ్–అలైవ్' పోస్టర్ను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తన కార్యాలయంలో.. పోలీస్ అధికారులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా..సీపీ మాట్లాడుతూ,రోడ్డు ప్రమాదాల కారణంగా అనేక కుటుంబాలు తీవ్రంగా నష్టపోతున్నాయని, ప్రతిరోజూ జరుగుతున్న ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన తప్పనిసరిగా పెరగాలని తెలిపారు.మద్యం సేవించి వాహనం నడపడం,రాంగ్ సైడ్ డ్రైవింగ్,సిగ్నల్ జంపింగ్ వంటి నిర్లక్ష్యపు చర్యలే రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలని పేర్కొన్నారు.ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.'అరైవ్–అలైవ్' కార్యక్రమం ద్వారా.. విద్యార్థులు,యువతలో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడంతో పాటు,హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి,అతివేగం,సిగ్నల్ జంపింగ్,మద్యం తాగి వాహనం నడపడం,మైనర్ డ్రైవింగ్ చేయరాదనే విషయాలను స్పష్టంగా తెలియజేస్తామని తెలిపారు.ట్రాఫిక్ నిబంధనలను కఠినంగా అమలు చేయడం,రాంగ్ రూట్లో ప్రయాణించే వాహనాలను స్వాధీనం చేసుకోవడం,రాత్రి సమయంలో రోడ్డు ఇరువైపులా వాహనాలు నిలిపివేయకుండా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.చలికాలంలో..దట్టమైన పొగమంచు కారణంగా రహదారులు,ఎదురుగా వచ్చే వాహనాలు,పాదచారులు, జంతువులు,ట్రాఫిక్ సిగ్నల్స్ స్పష్టంగా కనిపించవని తెలిపారు.ఈ పరిస్థితుల్లో అతివేగం,ఓవర్టేకింగ్కు పాల్పడకుండా జాగ్రత్త వహించాలని,తప్పనిసరిగా లో–బీమ్ హెడ్లైట్లను మాత్రమే ఉపయోగించాలని సూచించారు.వాహనాల మధ్య సురక్షిత దూరాన్ని పాటించాలని,అకస్మాత్తుగా బ్రేకులు వేయకూడదని,లేన్ మార్చడంలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అకస్మాత్తుగా బ్రేకులు వేయడం వలన వాహనం అదుపు తప్పే ప్రమాదం ఉందని హెచ్చరించారు.నిర్దిష్ట వేగంతో వాహనాలు నడపడం ద్వారా.. స్కిడింగ్ను నివారించవచ్చని చెప్పారు.తెలంగాణ పోలీస్ శాఖ సూచనలను ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా పాటించి,తమ ప్రయాణాన్ని సురక్షితంగా మరియు విజయవంతంగా ముగించాలని సీపీ కోరారు.ఈ కార్యక్రమంలో..ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, గోదావరిఖని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వరరావు, పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత మాసోత్సవాల పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ డాక్టర్ శబరీష్,



మహబూబాబాద్,జనవరి.1, జిల్లా ప్రతినిధి (నిజం న్యూస్ )గురువారం కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కలెక్టరేట్ లోని తన చాంబర్ లో రోడ్డు భద్రత మాసోత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 1, 2026 నుండి జనవరి 31, 2026 వరకు జాతీయ రోడ్డు భద్రత అవగాహన మాసోత్సవాలు – 2026 నిర్వహించనున్నట్లు దీని యొక్క నేపథ్యం సీక్ సే సురక్ష టెక్నాలజీ సే పరివర్తన అని అందుకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు రోడ్డు భద్రత వారోత్స కరపత్రాలను పంచడం బ్యానర్లను ఏర్పాటు చేయడం వాటిని జిల్లా కలెక్టర్ ఎస్పీ గార్ల చేతుల మీదుగా విడుదల చేయడం రోడ్డు భద్రత ప్రతిజ్ఞను చేయించడం జరుగుతుందని, పాఠశాల కూడళ్ళలో బ్యానర్లను పోస్టర్లను అంటించడం సీట్ బెల్ట్ గురించి ప్రజలకు అవగాహన కల్పించడం, హెల్మెట్ ధరించడం దీనికి సంబంధించి పాఠశాల, కాలేజీల విద్యార్థులతో ర్యాలీలు నిర్వహించడం కరపత్రాలను పంపిణీ చేయడం ఉల్లంఘించిన వారిపై చర్యలపై అవగాహన కల్పించడం 01.01.2026 నుండి 03.01.2026 వరకు జరుగుతుందని అన్నారు డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించడం, స్కూల్ బస్సుల భద్రతను పరీక్షించడం, విద్యార్థులచే వ్యాసరచన క్విజ్ పోటీలు వేగ నియంత్రణ మీద తనిఖీలు బైక్ ర్యాలీలు నిర్వహిస్తూ కరపత్రాలను పంపిణీ చేయడం జరుగుతుందని, పాదాచారుల భద్రత గురించి అవగాహన కల్పించడం పోలీసు రవాణా మరియు ఆర్ అండ్ బి అధికారులచే 04.01.2026 నుండి10.01. 2026 వరకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు విద్యార్థులచే పెయింటింగ్ పోటీలను నిర్వహించడం ఆర్టీసీ డ్రైవర్లకు రోడ్డు భద్రతలను అవగాహన కల్పించడం ప్రతి ఆర్టీవో ఆఫీస్ లో 15 నిమిషాలు ఆడియో మెసేజ్ ద్వారా రోడ్డు భద్రత గురించి అవగాహన కల్పించడం పాఠశాలల్లో వర్క్ షాప్స్ నాటకాల ద్వారా అవగాహన సైకిల్ ర్యాలీలు, ఎలక్ట్రిక్ వాహనాల ద్వారా పర్యావరణ భద్రతతో రోడ్డు భద్రత నిర్వహించడం జిల్లా రోడ్డు భద్రతా కమిటీ ద్వారా బ్లాక్ స్పాట్లను సరి చేయడం బస్టాండు ఆటో స్టాండ్లలో కరపత్రాలను పంపిణీ చేయడం పిల్లలచే రోడ్డు భద్రత గురించి ఆటపాటల తో అవగాహన కల్పించడం 18.1.26 నుండి 24.1.26 వరకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు ప్రజా రవాణా భద్రత గురించి వాటికి సంబంధించిన ఆప్స్ గురించి ప్రమాదాలకు ప్రతి స్పందించడం రేడియం స్టిక్కర్స్ గురించి అవి లేని భారీ వాహనాల మీద తనిఖీలు ప్రథమ చికిత్స అత్యవసర ప్రమాదాలకు ప్రతిస్పందించడం వైద్యశాఖ, రెడ్ క్రాస్ వారిని భాగస్వాములను చేయడం మీడియా ద్వారా అవగాహన కల్పించడం నివేదికలను మీడియా ద్వారా తెలియపరచడం 25.1. 26 నుండి 30.1. 26 వరకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు 31.1.26 ఉత్తమ అధికారులను, వాలంటీర్లను, పాఠశాలలకు, డ్రైవర్లకు అవార్డులు పంపిణీ నెలవారి నివేదికలను జరిగిన కార్యక్రమాలను తెలియజేయడం జరుగుతుందని అన్నారు ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆర్టీవో జైపాల్ రెడ్డి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు సాయిచరణ్, డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, పాల్గొన్నారు.



# వీరశైవ లింగాయత్ నూతన కమిటీ ఏర్పాటు

జడ్చర్ల జనవరి 1, (నిజం చెపుతాం)పట్టణ వీరశైవ లింగాయత్ నూతన కమిటీ ఏర్పాటు చేయడమైనదిజిల్లా అధ్యక్షులు  గాజుల శివకుమార్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కొండా వీరణ్ణ ఉమ్మడి జిల్లా క్రమశిక్షణ కమిటీ చైర్మన్ డా!! మూల సిద్ద లింగంజిల్లా గౌరవ అధ్యక్షులు: ఆవుటి మల్లికార్జున్ రిటైర్డ్ తహసీల్దార్  జిల్లా కోశాధికారి కూర శివ కుమార్ .ముఖ్య అతిధులు జిల్లా కమిటీ వీరశైవ లింగాయత్ అధ్యక్షులు శివకుమార్ మరియు కొండ వీరన్న జిల్లా బాడీ సమక్షంలో జడ్చర్ల టౌన్ మరియు మండల కమిటీ ఎన్నుకోవడం జరిగింది టౌన్ కమిటీలో అధ్యక్షులు కనిశెట్టి కిరణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి అశ్విని ప్రేమ్ కుమార్ కోశాధికారి ఎల్పటి వినయ్ కుమార్ మీడియా కన్వీనర్ గా కనిశెట్టి కిరణ్ మరియు కార్తీక్ గౌరవ అధ్యక్షులుగా బాద్మి రవి శంకర్ మండల్ కమిటీ    మండల అధ్యక్షులు బొంగుల సురేష్ కుమార్ ప్రధాన కార్యదర్శి ఎం నాగరాజు కోశాధికారి ఎన్ శశికుమార్ మీడియా ఇంచార్జి క్రాంతి గౌరవ అధ్యక్షులు బొంగుల శ్రీనివాసులు ఆలూరి రజినీకాంత్ అరవింద్ ప్రేమ్ ఈ యొక్క కమిటీ ఏర్పాటు చేసుకోవడం జరిగింది మండల్ బాడీ టౌన్ బాడీ సన్మాన కార్యక్రమం ప్రమాణస్వీకారం చేయించడం జరిగింది





# ఇబ్బందులు పడకుండా తక్షణ చర్యలు.




**- గ్రామ పంచాయతీలో నూతన సంవత్సర వేడుకలు.**
**- ముదిరాజ్ ఆధ్వర్యంలో సన్మానం.**

మహాదేవపూర్, జనవరి 1( నిజం చెపుతాం) గ్రామ ప్రజలు ఎక్కడ ఇబ్బంది పడకుండా తక్షణ తాత్కాలిక చర్యలు మరమ్మత్తులు చేపట్టడం జరుగుతుంది. దీనిలో భాగంగానే, మండల కేంద్రంలోని వారసంత నిర్వహించబడే గడి వద్ద, గ్రామ ప్రజలు ప్రత్యేకంగా మహిళలు వారసంతకు వెళ్లే క్రమంలో, రహదారి సక్రమంగా లేకపోవడం అనేక ఇబ్బందులకు గురవుతున్న క్రమంలో, ప్రత్యేకంగా మహిళలు వృద్ధులు ఎక్కుటకు మెట్ల సహకారం లేకపోవడంతో, స్థానిక సర్పంచ్ హసీనా అక్బర్ దృష్టికి తీసుకువెళ్లగా, తక్షణమే స్పందించి, ప్రజలకు వారసంత కు వెళ్ళుటకు ఇబ్బందులు ఎదుర్కోకుండా, మెట్ల ఏర్పాటు, ముందటి భాగం వద్ద కాంక్రీట్ తో, ప్లాస్టింగ్ చేయించి, ప్రజలకు వారసంతకు వెళ్ళుటకు ఇబ్బందులు లేకుండా చేయడం జరిగింది.

**గ్రామ పంచాయతీలో నూతన సంవత్సర వేడుకలు...**

మహాదేవపూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మరియు పాలకవర్గం తో పాటు, పంచాయతీ సిబ్బంది ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది, నూతన సంవత్సర వేడుకల్లో సర్పంచ్ హసీనా అక్బర్ ఖాన్, కొత్త సంవత్సర కేక్ ను కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఉప సర్పంచ్ మరియు పాలక వర్గానికి, గ్రామ పంచాయతీ సిబ్బంది కేక్ తినిపించి కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలపడం జరిగింది. గ్రామపంచాయతీ లో సిబ్బంది తో కలిసి నూతన సంవత్సర వేడుకలు చేసుకోవడం, సభకు ఎంతో ఆనందంగా



ఉందని, గ్రామపంచాయతీ సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

**ముదిరాజ్ ఆధ్వర్యంలో సన్మానం...**

మహదేవపూర్ గ్రామ సర్పంచ్ హసీనా అక్బర్ ఖాన్ తో పాటు ఉపసర్పంచ్ శ్రీజ, వార్డ్ సభ్యులకు ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో, సంఘం అధ్యక్షుడు వార్డు సభ్యుడు స్వామి మరియు శ్రీనివాస్, అలాగే ముదిరాజ్ సంఘం, పెద్దల సమక్షంలో సర్పంచ్ ఉప సర్పంచ్ తోపాటు వార్డ్ సభ్యులకు, సన్మానించడం జరిగింది. గురువారం రోజు ముదిరాజ్ కమిటీ భవరంలో, సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది, గ్రామ పంచాయతీ పాలకవర్గ సన్మాన కార్యక్రమానికి, ముదిరాజ్ కులస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని, సర్పంచ్ హసీనా అక్బర్ ఖాన్ తో పాటు ఉపసర్పంచ్ శ్రీజ వార్డు సభ్యులకు, సన్మానించి ఆశీర్వదించడం జరిగింది. కార్యక్రమాలలో సర్పంచ్ ఉప సర్పంచ్ తో పాటు వార్డు సభ్యులు, అస్ రార్, ఖురేషి మొహమ్మద్, గడ్డం స్వామి,మ్మయ్య, చంద్రశేఖర్, రాములు, మొగిలి, పద్మ, తోపాటు, గ్రామపంచాయతీ సిబ్బంది రమేష్, ఠాకూర్ సింగ్,సఫాయి కారంచారీలు  పాల్గొనడం జరిగింది.

# పోలింగ్ స్టేషన్ల వారీగా.. రామగుండం నగరపాలక సంస్థ ముసాయిదా ఓటర్ల  జాబితా

రామగుండం జనవరి 1, (నిజం న్యూస్)పోలింగ్ స్టేషన్ల వారీగా రామగుండం నగర పాలక సంస్థ ముసాయిదా ఓటరు జాబితా ఈ రోజు అనగా 01.01.2026న, కార్యాలయ నోటీస్ బోర్డు పై ప్రదర్శించడం జరుగుతున్నది. ముసాయిదా ఓటరు జాబితాలో ప్రచురించిన పేర్లు చిరునామాలపై ఏవైనా అభ్యంతరాలు ఉన్న ఎడల లిఖిత పూర్వకంగా నగరపాలక సంస్థ కార్యాలయంలో.. సమర్పించవలసి ఉంటుంది.అలాగే నగర పాలక సంస్థ స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో రామగుండం నగర పాలకసంస్థ కార్యాలయంలో.. తేదీ : 05.01.2026 రోజున ఉదయం 11.00 గంటలకు ముసాయిదా ఓటరు జాబితాపైచర్చించుటకు సమావేశం ఏర్పాటు చేయబడినది.



# నూతన సంవత్సరాన్ని సురక్షితంగా స్వాగతించాలి..

**- గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి**
**- నూతన సంవత్సరం సందర్భంగా గోదావరిఖని పోలీస్ స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు..**



రామగుండం జనవరి 1, (నిజం న్యూస్)రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాలు, పెద్దపల్లి డీసీపీ రామ్ రెడ్డి ఉత్తర్వుల ప్రకారం గోదావరిఖని ఏసిపి ఎం రమేష్ పర్యవేక్షణలో.. గోదావరిఖని వన్టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, రవీందర్ ల ఆధ్వర్యంలో,నూతన సంవత్సరం వేడుకల నేపథ్యంలో ప్రజల ప్రాణ భద్రత,రోడ్డు భద్రతను దృష్టిలో ఉంచుకొని గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని 5 ఇంక్లైన్,రమేష్ నగర్, తిలక్ నగర్,గాంధీ చౌక్,అడ్డగుంటపల్లి, మార్కండేయ కాలనీ తదితర ప్రాంతాలలో ప్రత్యేకంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించడం జరుగుతుంది.మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని గోదావరిఖని వన్ టౌన్



ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి స్పష్టం చేశారు.నూతన సంవత్సరాన్ని సురక్షితంగా, ఆనందంగా జరుపుకోవడం కోసం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు అధికంగా ఉంటాయని, అందువల్ల ప్రజలు తమ కుటుంబాల భద్రతను దృష్టిలో ఉంచుకొని,డ్రంక్ అండ్ డ్రైవ్‌కు దూరంగా ఉండాలని సూచించారు.పోలీసు శాఖ చేపడుతున్న ఈ చర్యలకు ప్రజలు సహకరించి,నూతన సంవత్సరాన్ని సురక్షితంగా స్వాగతించాలని కోరారు.

# మళ్లీ అలాంటి పరిస్థితులు తెలంగాణలో కనిపిస్తున్నాయి: కేటీఆర్

**- క్యాలెండర్‌లో తేదీలు మారుతున్నాయి కానీ ప్రజల జీవితాలు మారడం లేదన్న కేటీఆర్**
**- రెండేళ్లుగా తెలంగాణ తిరోగమనం వైపు ప్రయాణిస్తోందని ఆందోళన**
**- తెలంగాణ ప్రజల గుండెల్లో కేసీఆర్, గులాబీ జెండా శాశ్వతమని వ్యాఖ్య**

– క్యాలెండర్‌లో తేదీలు, సంవత్సరాలు మారుతున్నాయని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓట్లు వేసిన ప్రజల జీవితాల్లో మాత్రం మార్పు రావడం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక జీవితాల్లో మార్పులు ఏమో గానీ, తెలంగాణ రాకముందు రోజులు మళ్లీ కనిపిస్తున్నాయని ఆయన వ్యాఖ్యానించారు. తెలంగాణ భవన్‌లో ఆయన బీఆర్ఎసస్ పార్టీ నూతన సంవత్సర డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాష్ట్రం రెండు సంవత్సరాలుగా అభివృద్ధి వైపు కాకుండా తిరోగమనం వైపు ప్రయాణిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఏర్పడక ముందు, కేసీఆర్ ముఖ్యమంత్రి కాకముందు ఉన్న పరిస్థితులు తిరిగి వస్తున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రైతులు యూరియా కోసం ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కేంద్రంతో, సమైక్యవాదులతో కేసీఆర్ నాయకత్వంలో 14 సంవత్సరాలు పోరాటం చేసి తెలంగాణ సాధించామని అన్నారు.కేసీఆర్ పదేళ్ల కాలంలో తెలంగాణలో అభివృద్ధి పరుగులు పెట్టిందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పలు సమస్యలపై బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు బలంగా గళమెత్తారని కేటీఆర్ అన్నారు. గెలుపోటములు శాశ్వతం కాదని, తాత్కాలికమని గుర్తు పెట్టుకోవాలని అన్నారు. తెలంగాణ ప్రజల గుండెల్లో కేసీఆర్ స్థానం, గులాబీ జెండా శాశ్వతమని అన్నారు. ఇతర పార్టీలకు తెలంగాణ రాజకీయాలు ఒక ఆట అయితే, బీఆర్ఎస్‌కు సంక్షేమం, అభివృద్ధి ముఖ్యమని అన్నారు.కేంద్రం, రాష్ట్రం కలిసి, రెండు పార్టీలు ఒకటై బీఆర్ఎస్‌పై దాడి చేస్తున్న విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ప్రజల దీవెన, దైవ ఆశీర్వాదం ఉన్నంతకాలం ఎవరూ ఏమీ చేయలేరని ధీమా వ్యక్తం చేశారు. ఎన్ని కుట్రలు చేసినా బీఆర్ఎస్‌ను అణచివేయడం ఎవరికీ సాధ్యం కాదని కేటీఆర్ అన్నారు. 2028లో తిరిగి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిగా చూడటమే బీఆర్ఎస్ లక్ష్యమని, అదే తమ ధ్యేయమని, ఆ దిశగా ముందుకు సాగాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

# 2025లో పెరిగిన తిరుమల శ్రీవారి లడ్డూల అమ్మకం..

**- 2025లో రికార్డు స్థాయిలో శ్రీవారి లడ్డూల విక్రయాలు**
**- మొత్తం 13.52 కోట్ల లడ్డూలను విక్రయించిన టీటీడీ**
**- 2024తో పోలిస్తే 1.37 కోట్ల లడ్డూలు అదనం**
**- భక్తుల రద్దీ, నాణ్యతపై నమ్మకమే అమ్మకాలు పెరగడానికి కారణం**

తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం విక్రయాల్లో 2025వ సంవత్సరం సరికొత్త రికార్డును నెలకొల్పింది. 2025లో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) మొత్తం 13.52 కోట్ల లడ్డూలను భక్తులకు విక్రయించింది. 2024లో విక్రయించిన 12.15 కోట్ల లడ్డూలతో పోలిస్తే ఇది సుమారు 1.37 కోట్లు అధికం కావడం విశేషం.2025లో లడ్డూల అమ్మకాల్లో దాదాపు పది శాతం వృద్ధి నమోదైంది. అంతేకాకుండా, డిసెంబర్ 27వ తేదీన ఒక్కరోజే ఏకంగా 5.13 లక్షల లడ్డూలు విక్రయించి టీటీడీ మరో రికార్డు సృష్టించింది. ఏడాది పొడవునా భక్తుల రద్దీ గణనీయంగా పెరగడం, ముఖ్యంగా వైకుంఠ ద్వార దర్శనం వంటి ప్రత్యేక పర్వదినాలు, బ్రహ్మోత్సవాలు, సెలవు రోజుల్లో భక్తులు భారీగా తరలిరావడమే ఈ పెరుగుదలకు ప్రధాన కారణంగా తెలుస్తోంది.లడ్డూ ప్రసాదం నాణ్యత, రుచిపై భక్తుల్లో ఉన్న అచంచల విశ్వాసం, పెరిగిన డిమాండ్‌కు అనుగుణంగా టీటీడీ ఉత్పత్తి సామర్థ్యాన్ని రోజుకు 3.5 లక్షల నుంచి 4 లక్షలకు పెంచడం వంటి చర్యలు కూడా అమ్మకాలు పెరగడానికి దోహదపడ్డాయి. గతేడాది జులై నెలలో ఏకంగా రూ.62.2 కోట్ల విలువైన లడ్డూలు అమ్ముడవడం కూడా ఈ ఏడాది రికార్డులో కీలక పాత్ర పోషించింది.

# అత్యాధునిక హంగులతో వందే భారత్ స్లీపర్..

**- గువాహటి-కోల్‌కతా మధ్య తొలి వందే భారత్ స్లీపర్ రైలు**
**- త్వరలోనే జెండా ఊపి ప్రారంభించనున్న ప్రధాని మోదీ**
**- మొత్తం 16 కోచ్‌లు.. 823 మంది ప్రయాణించేలా ఏర్పాట్లు**
**- 3 ఏసీ టికెట్ ధర సుమారు రూ. 2,300గా నిర్ణయం**

దేశంలో ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న వందే భారత్ స్లీపర్ రైలు పరుగులకు సిద్ధమైంది. ఈ రైలుకు సంబంధించిన తొలి రూట్‌ను కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ఈరోజు అధికారికంగా ప్రకటించారు. అస్సాంలోని గువాహటి నుంచి పశ్చిమ బెంగాల్‌లోని కోల్‌కతా మధ్య తొలి వందే భారత్ స్లీపర్ రైలు నడవనుందని ఆయన వెల్లడించారు. ఇప్పటికే ఈ రైలు టెస్టింగ్, సర్టిఫికేషన్ ప్రక్రియ పూర్తయిందని, త్వ‌ర‌లోనే ప్రధాని నరేంద్ర మోదీ ఈ సర్వీసును జెండా ఊపి ప్రారంభిస్తారని తెలిపారు.ఇటీవల కోటా-నాగ్దా సెక్షన్‌లో నిర్వహించిన ఫైనల్ ట్రయల్ రన్‌లో ఈ రైలు గంటకు 180 కిలోమీటర్ల వేగంతో విజయవంతంగా దూసుకెళ్లింది. ఈ రైలులో మొత్తం 16 కోచ్‌లు ఉండగా.. ఇందులో 11 థర్డ్ ఏసీ, 4 సెకండ్ ఏసీ, ఒక ఫస్ట్ ఏసీ కోచ్ ఉన్నాయి. ఒకేసారి మొత్తం 823 మంది ప్రయాణించేలా దీనిని రూపొందించారు. వ్యాపారవేత్తలు, కుటుంబాలు, విద్యార్థులతో పాటు పర్యాటకులకు ఈ రాత్రిపూట ప్రయాణం (ఓవర్‌నైట్ జర్నీ) ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని మంత్రి పేర్కొన్నారు.టికెట్ ధరల విషయానికొస్తే.. ఆహారంతో కలిపి థర్డ్ ఏసీకి సుమారు రూ. 2,300, సెకండ్ ఏసీకి రూ. 3,000, ఫస్ట్ ఏసీకి రూ. 3,600గా ఉండనున్నట్లు సమాచారం. ప్రయాణికుల భద్రత, సౌకర్యాలకు పెద్దపీట వేస్తూ ఈ రైలును తీర్చిదిద్దారు. ఎర్గోనామిక్ బెర్తులు, ఆటోమేటిక్ డోర్లు, అత్యాధునిక లైటింగ్, శబ్దం రాకుండా ప్రత్యేక చర్యలు, కవచ్ యాంటీ కొలిజన్ సిస్టమ్ వంటి ఆధునిక హంగులు ఇందులో ఉన్నాయి. వరల్డ్ క్లాస్ సౌకర్యాలతో కూడిన ఈ వందే భారత్ స్లీపర్.. రాత్రి ప్రయాణాల్లో ప్రయాణికులకు సరికొత్త అనుభూతిని ఇవ్వనుందని రైల్వే శాఖ తెలిపింది.

# కుట్రదారుల ముసుగులు తొలగిపోయాయి: యూనస్ సర్కార్‌పై షేక్ హసీనా ఫైర్

**- మహమ్మద్ యూనస్ తాత్కాలిక ప్రభుత్వంపై షేక్ హసీనా తీవ్ర ఆరోపణలు**
**- అవినీతి, స్వార్థంతో దేశాన్ని చీకట్లోకి నెడుతున్నారని విమర్శ**
**- దేశాన్ని కాపాడేందుకు ప్రజలంతా ఏకం కావాలని పిలుపు**
**- ప్రపంచవ్యాప్తంగా బంగ్లాదేశ్ ప్రతిష్ఠ దెబ్బతిన్నదని ఆవేదన**
**- కొత్త ఏడాదిలో నిర్ణయాత్మక ఫలితం చూస్తామని ధీమా**

బంగ్లాదేశ్ మాజీ ప్రధాని, అవామీ లీగ్ అధ్యక్షురాలు షేక్ హసీనా.. మహమ్మద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. నూతన సంవత్సర సందేశంలో భాగంగా గురువారం ఆమె స్పందిస్తూ... తీవ్ర అవినీతి, అసత్యాలు, స్వప్రయోజనాలతో ప్రస్తుత పాలకులు దేశాన్ని చీకటిలోకి నెట్టివేస్తున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. దేశాన్ని కాపాడుకోవడానికి ప్రజలంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు.ఈ మేరకు అవామీ లీగ్ పార్టీ 'ఎక్స్' ఖాతాలో షేక్ హసీనా సందేశాన్ని పంచుకుంది. "దేశాన్ని నాశనం చేయడానికి కుట్రలు పన్నుతున్న వారి ముసుగులు, దుర్మార్గపు ముఖాలు ఇప్పటికే ప్రజల ముందు బట్టబయలయ్యాయి. చట్టవిరుద్ధంగా అధికారాన్ని చేజిక్కించుకున్న వారు, మిమ్మల్ని బందీలుగా పట్టుకుని అంతులేని అవినీతి, అబద్ధాలతో దేశాన్ని ఎలా చీకట్లోకి నెట్టారో మీరంతా చూశారు" అని హసీనా పేర్కొన్నారు.ప్రస్తుత పాలకుల వల్ల ప్రపంచవ్యాప్తంగా బంగ్లాదేశ్ అంటే ఒక భయంగా మారిందని, అందుకే ఏ దేశం కూడా బంగ్లాదేశ్‌ను, దాని ప్రజలను గౌరవంగా చూడటం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. విదేశీ పెట్టుబడిదారులు, దాతృత్వ సంస్థలు ఎదుర్కొంటున్న అభద్రత, దేశంలో నెలకొన్న గందరగోళ పరిస్థితుల కారణంగా ఆర్థిక వ్యవస్థ పూర్తిగా కుప్పకూలిపోయిందని వివరించారు.'మతం, వర్ణం, వర్గం, వృత్తి, జాతి అనే తేడా లేకుండా ఈ దేశం నిజంగా ప్రజలందరిదీ కావాలన్నదే నా కల, జీవితకాల పోరాట ఆకాంక్ష. కొత్త సంవత్సరం ప్రజలందరి జీవితాల్లో సామరస్యం, సంతోషం, శ్రేయస్సు తీసుకురావాలి" అని హసీనా ఆకాంక్షించారు. తమ ప్రభుత్వం ప్రపంచ వేదికపై దేశానికి గౌరవప్రదమైన స్థానాన్ని కల్పించడానికి అవిశ్రాంతంగా పనిచేసిందని, కానీ ఇప్పుడు బంగ్లాదేశ్ ప్రత్యేక గుర్తింపు, పాకిస్థాన్ కు వ్యతిరేకంగా 1971 విమోచన యుద్ధ వారసత్వం ప్రశ్నార్థకంగా మారాయని ఆమె ఆవేదన చెందారు."ఈ చీకటి ప్రయాణం నుంచి దేశాన్ని కాపాడేందుకు మనమందరం ఏకం కావాలి. కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ, దేశాన్ని రక్షించుకోవడానికి